# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*

నాగార్జునాద్రి మున్నని
పాలరాలపై
శిల చెండించె మా
శిల్ప బాల
విద్యానగర మంజుల్లో
ధ్యాన వీధుల
నవ్యతల్ వెరపె మా
కావ్య కన్య
త్యాగరాయల ప్రేమ
రాగ డోలికలలో
కమ్మగా మూగె మా
గానలక్ష్మి
ఏకశిలాపురీ ప్రాకార
శిఖరాల
విహరించె మా
వీర విజయరాజ్ఞి



దిక్కు దిక్కుల కీర్తి
చంద్రికలు నింపి
వెలుగులు వెలార్చు
కానిమె మా
తెలుగు తల్లి
నా పురా వైభవా
నంద నందనమున
నవ్వు కొన్నవి నవ
వసంతములెన్నొ!

— 'కరుణశ్రీ'
జంధ్యాల పాపయ్య శాస్త్రి

సరసులు
సహృదయులు
సన్మిత్రులు
సమగ్రులు
నగు

మా పాఠకులకు
ఈ యుగాదిన
అక్షయ
సంపత్తులు
సిద్ధించు గాక.
... తె.క.స.

Bulk Rate
US Postage
PAID

TO:

Address Correction Requested

April 1986

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్యపత్రిక

సంపుటి:3 ఏప్రెల్ '86 సంచిక 4

**The Telugu Fine Arts Society, Inc.**

**(A Not for Profit Corporation)**

తెలుగు కళాసమితి

**77 Hillcrest Avenue, Morristown, N.J. 07960**

**Board of Trustees**
**1986 - 1988**

*President*
Dr. Rama K. Jonnada
(201)267-1764

*Vice President*
Mr. Ram Ammanamanchi
(718)565-7543

*Secretary*
Dr. V. Rajarao Bandaru
(201)821-4268

*Treasurer*
Ms. Nirmala Akkapeddi
(201)267-7424

**Committee Chairpersons**

*Cultural*
Mr. Chintalapati S. Sastri
(201)390-4037

*Educational*
Mr. Sankararao Polepalli
(201)445-3279

*Literary*
Dr. K. V. Rao
(718)886-4647

*Philonthrophic*
Ms. Mangala Gouri Manikonda
(201)297-7422

*Social*
Ms. Vijayalakshmi Chimmiri
(718)445-6098

*Editor*
Dr. Kidambi Raghunath
1 Woodlake Dr.
Piscataway, NJ 08854
(201)463-0876

We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.

అట్టమీది బొమ్మ:
"ఉగాది మాలక్ష్మి"
— బాపు.

## వార్తలు:

1. July 7, 1986 నుండి ఆగష్టు 1, 1986 వరకూ న్యూయార్క్ లోని హిందూ దేవాలయములో ప్రఖ్యాత కూచిపూడి నర్తకీమణి కుమారి శోభానాయుడు, ఆమె శిష్యురాలు: కుమారి పద్మ: ఉదయం 8.30 నుండి సాయంత్రం 5 గంటలవరకు సోమవారము నుండి శుక్రవారం వరకు కూచిపూడి నృత్యశిక్షణ నిస్తున్నారు. ఈ సదవకాశమును ఉపయోగించ దలుచుకొన్న వారు డా. కే.వి. రావు (718)-886-4647 గారిని సంప్రదించవలసినదిగా కోరుచున్నాము.

2. 1987 లో St. Louis, Missouri లో ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనము జరుగబోతోంది. వివరముల కొరకు రాబోయే సంచికలను చూడండి.

—

## విషయసూచిక ............INDEX:

1. మామాట ............ 3
2. నీబాధ్యత.. కవిత.. కనకారావ్ సలాది ............ 5
3. సంగీత త్రిమూర్తులు... బి.ఎస్. రావు ............ 6
4. Telugu Jyothi's 20 Questions.. KURAO ............ 7
5. PROBLEM OF THE MONTH ............ 7
6. గలి.. మినీకథ... గుడిమెట్ల గోపాలకృష్ణ ............ 8,9
7. ప్రాణ స్పందన... కవిత... శ్రీనగేష్ ............ 10.
8. సంగీతమూర్తిత్రయ ది నోత్సవ వివరాలు ............ 10
9. PRAPATTI .. DR VENKAT KANUMALLA ............ 11
10. విప్లవ పురాణం.. కథ... సి.యస్. మురళి ............ 12,13,14
11. శేషేంద్ర జాలం ............ 14
12. ఉగాది ... తిరుమల రామచంద్ర ............ 15
13. క్యాలెండర్ కబుర్లు ... రంగనాథ్ ............ 16
14. పండుగలకు పెళ్ళి... మేకా మన్మధరావు ............ 16
15. శిక్ష .... కళాశాస్త్రి ............ 16
16. Our Telugu stars ............ 17
17. అమ్మ...... శివరాజు పరబ్రహ్మమూర్తి ............ 18
18. త్యాగరాజకృతి ... సత్యరామప్రసాద్ కొల్లూరి ............ 18
19. AN ALGEBRAIC COMEDY: V.D. ANDAVOLU ............ 19
20. సాంప్రదాయం.. మినీకథ – శేషకుమార్, ప్రసాద్ ............ 20,21
21. వంటవార్పు .... సుబ్బలక్ష్మి ............ 22
22. Your taxes .... Dama Venkiah ............ 23
23. Paying for college ............ 24
24. నీ కష్టసుఖాలు ... శ్రీ హర్ష ............ 25
25. మాయా వినోదం... బి.వి. పట్టాభిరామ్ ............ 26
26. వంశీ సత్కారాలు .. వంశీప్రియ మండలి ............ 27
27. ఇల్లు కావాలా? .. కథ..... చిన్నకోట సుశీలాదేవి ............ 28,29
28. ANSWERS TO QUESTIONS ............ 30
29. ఉగాది కార్యక్రమము ............ 31.

<u>Our Advertisers:</u>

1. Kamala ...3; 2. Ali .... 4; 3. Madhu K. Reddy ...5; 4. Dataguru ...5; 5. Radhika ....5, 6. Ramesh Sakaria ...6; 7. VRD Systems ....6; 8. Coral & Jade Novelty ... 7; 9. India Bazaar ....10; 10. Ram Kolluri ...11; 11. Bank of India ...15; 12. Flushing Carpet Center ....16; 13. Good Care Nursing ....17; 14. N. Sethia ...18; 15. R.K. Video ...19; 16. Paul Rajan ...19; 17. B&A Securities ...21; 18. Manikonda ...22; 19. State Bank of India ...24; 20. Lakshmi Palace ...25; 21. Neetha Corals ...25; 22. Dama Venkiah ...26; 23. Shamiana .. 28; 24. Krishna Vempaty ... 28; 25. Venkata Goli ...29; 26. Air India –32.

**The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.**

## మా మాట

ఈ అక్షయ యుగాది మీకు సుఖ శాంతి సౌభాగ్యాలు తెస్తుందని మన తెలుగు కళా సమితి కోరుతున్నది. గత మూడు సంవత్సరములుగా మన ఈ సమితి, ఈ జ్యోతులు అఖండంగా ప్రజ్వరిల్లుతున్నాయి. భావి తెలుగులకు మన భాష, సంస్కృతి, సాహిత్యములను పరిచయము చేయవలయునను యుద్దేశ్యముతో ప్రారంభించ బడిన యీ పత్రిక నెలానెలా సరిక్రొత్త శోభలతో వెలువడుతోంది. సాధ్యమున్నంత వరకు, సంస్కృతీ పరమైన, విజ్ఞాన విశేషాలను కూడా ప్రచురిస్తూవస్తున్నాము. ప్రతినెలా మత, తత్త్వ సంబంధమైన విషయములను కూడా ప్రచురిస్తున్నాము. మన తరువాత మన పిల్లలే మన సంస్కృతిని అభివృద్ధిలోనికి తీసుకరాగలగాలి. మనము శ్రద్ధ వహించి, యీ విషయములను వాళ్ళకు చెప్పలేకపోతే మన ప్రయత్నములన్నీ వృథాయే. చిన్నప్పటి నుండి మన భాషను నేర్పడం, ముఖ్యంగా మనం మన భాషలోనే వాళ్ళలో మాటలాడడం లాంటివి చేయకపోతే, పెద్దయింతరువాత అసలే రాదు. మనకున్న సమయంలోనే విధిగా తీరిక చేసుకుని జ్యోతి లాంటి పత్రికలలో ప్రచురితమైన అంశములను తెలుగులోనూ, కుదరకపోతే ఇంగ్లీషులోనూ తర్జుమా చేసి పిల్లలకు చెప్పడం, వారికి మన సంస్కృతి మీద అభిమానము కల్పించడం లాంటివి చేయాలి. సమితి కార్యక్రమములకు తీసుకరావాలి. తమలాంటి వాళ్ళు యింకా ఎందరో వున్నారనే అభిప్రాయం కలిగించాలి. ఇవన్నీ వాళ్ళకు అవసరం లేదు. శుద్ధ దండుగ అని మీరే అనుకుంటే చేయగలిగిందేమీ లేదు అలా అనుకునే ముందు వీటివల్ల వచ్చే నష్టమేమిటని ఒకసారి ఆలోచిస్తే నష్టాలు కనబడకపోగా లాభాలే ఎన్నో కనబడతాయి.

ఈ తెలుగుజ్యోతి ప్రచురణకై చాలా డబ్బు ఖర్చవుతోంది. అందరూ గనుక మన సమితి సభ్యులుగా చేరినట్లయితే యీ జ్యోతి అఖండంగా వెలుగుతుంది. పరిసర రాష్ట్రములలోనే గాక ఉత్తర అమెరికాలోని పలు రాష్ట్రములవారికి యీ తెలుగుజ్యోతి ప్రసరిస్తోంది. మీరూ, మీ స్నేహితులకు, పరిచయస్థులకు మన సమితిని, ఆశయాలను, ఉద్దేశ్యాలను తెలియజెప్పండి. సుమారు 400 మంది యావజ్జీవ సభ్యులుగా చేరితే ఈ జ్యోతి నిరంతరాయంగా వెలుగునిస్తుంది. మీ అభిప్రాయములను పత్రికా ముఖంగా తెలియజేయండి. మీరు ఇప్పటినుండే దీన్ని పోషించకపోతే, మీకవసరమొచ్చినప్పుడు లేకపోవచ్చుగా. ఈ ప్రజాస్వామ్య పరిపాలనలో ఎంత ఎక్కువ మంది జతగూడితే అంత ప్రబలంగా మన అభిప్రాయములను, మన కష్టనిష్ఠూరాలను మన నాయకులు వినగలుగుతారు. DON'T BE A MERE SPECTATOR. JOIN AND MAKE YOURSELF HEARD. ఈ సంఘీభావంతో ముందుకు నడువగలుగుతే మన ముందుతరములవారికి తగిన అండదండల నివ్వగలుగుతాము. మన హక్కులను మనం నిలబెట్టుకోగలుగుతాము. త్వరపడండి.

మరోసారి ఉగాది శుభాకాంక్షలతో......

— తెలుగు కళా సమితి —

(కె.ర.)

**PLEASE GET MEMBERSHIP IN TFAS.**


# KAMALA ENTERPRISES
## INDIAN GROCERY STORE
(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

- Full Line Of Indo-Pak And West Indies Groceries
- Gold (Bangles, Coins & Chains)
- Jewelry (Semi-Precious Stones, Crystal, etc.)
- Sarees
- Video Movies (Tamil Telegu,
- Malayalam & Hindi Movies For
- Rent From $1.00 A Day
- Fresh Vegetables Every Week Including Karive Paku

కరివేపాకు

OUR PRICES CAN'T BE BEAT
CHECK OUT OUR "SALE PRICES" ON SELECTED ITEMS EVERY WEEK.
- ASK FOR OUR MONTHLY PAYMENT PLAN AT NO INTEREST.

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
MONDAY THRU FRIDAY
10 A.M. TO 8:30 P.M.
SATURDAY & SUNDAY
8:00 A.M. TO 8:30 P.M.
Conveniently Located

SPECIAL
FOR $30.00 purchase Small S.S. Tumbler
FOR $60.00 purchase large Stainless Steel Glass
CALL FOR DELIVERY INFORMATION.

718-899-5959

OPEN SEVEN DAYS A WEEK

# ALI ENTERPRISES

# AUDIO VIDEO OUTLET, INC.

**73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372**

**TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)**

**RETAIL . WHOLESALE . EXPORT**

**MAIL ORDERS EXECUTED PROMPTLY**

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

# నీ బాధ్యత

మనదీ - ఈ భారత దేశం
మనదేరా - స్వతంత్ర దేశం. "మనదీ"

అన్నమాట మరువకురా
ఉన్నమాట బాటుమురా
బాధ్యతలను మరచిపోకు
హక్కులేమి విడవబోకు "మనదీ"


భరతమాత బిడ్డలలో - నీ
కొకటివన్న మాట మరవబోకు "మనదీ"

సుందరమగు - భరతావనిలో
నవస్వర్గం - సృష్టించాలి
మూడు రంగుల జాతిపతాకం
ఆకసాన ఎగరేయాలి "మనదీ"

బడుగు ప్రజల - సౌకర్యానికి
పసిడి బాట - నిర్మించాలి
దేశప్రజలు - నీ కృషి గాంచి
నిర్భయముగ - గర్వించాలి. "మనదీ"

నీకూ ఒక బాధ్యతుందనీ
నిదురనైన మరువకురా
నిర్భయముగ సాగుమురా "మనదీ"

* 'కనకారావ సలాది'
ఆకాశవాణి - విశాఖపట్నం.





## NOTICE

On November 19, 1983, I distributed a paper at the General Body meeting of the Telugu Literary Cultural Association in Queens, New York, in which I made certain malicious accusations against Dr. K.V. Rao. They were based on a letter I received which I believed was written by Dr. Rao, but which in fact was not.

In the interest of bringing harmony among members of the association, Dr. Rao has agreed to withdraw his lawsuit over this matter.

I regret the difficulties caused by the incident and I hereby withdraw those accusations unconditionally.

**MADHU K. REDDY**

— ADVT. PAID FOR BY MADHUSUDAN REDDY

**WE DELIVER THE BEST IN THE BUSINESS!**

SPECIAL SALE ON DEMO UNITS | LATEST IBM-PC AT IN STOCK

Hayes · IBM · HERCULES · EPSON · PCjr. · PGS · apple · COMPAQ · AMDEK · QUADRAM CORPORATION · OKIDATA · WANG

(Our prices are the lowest in New York)

**DON'T COMPROMISE: COME TO THE SPECIALISTS!**

We Will Write Programs To Meet Your Business Needs.

PERIPHERALS: • MONITORS — all brands • PRINTERS • DISK DRIVES • MODEMS

SOFTWARE: • ACCOUNTING • EDUCATIONAL • MEDICAL • GAMES • TRAVEL AGENCY

**DATAGURU**

75-23 Broadway, Elmhurst, N.Y. 11373 (718) IBM-6100

*For Your Legal Needs in the Tri-State Area*

**RADHIKA S. NAGUBANDI**

**ATTORNEY AT LAW**

49 Maple Avenue, New City, NY 10956

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Law, Andhra University, India*

APPOINTMENTS CAN BE MADE IN NEW YORK & NEW JERSEY

(914) 634-3696 — (914) 634-4004 (evenings)

# సంగీత త్రిమూర్తులు...

శ్రీమతి అంబరావు
FLUSHING, NY.

"సంగీత త్రిమూర్తు"లను పేరు బడసిన త్యాగరాజస్వామి (1767-1847), ముత్తుస్వామిదీక్షితులు (1775-1835), శ్యామశాస్త్రి (1762-1827) గారలు తిరువారూరు నందు జననమందిరి. త్యాగయ్యగారికి నారదమహర్షులు, "స్వరార్ణవము"ను గ్రంథము నిచ్చినట్లును, ముత్తుస్వామి దీక్షితులకు చిదంబరనాథయోగి యను గురువులు నోటని తెరవమని కలకండ నోటిలో వేసినట్లును, శ్యామశాస్త్రులకు సంగీతస్వామిగారు జ్ఞానోపదేశము చేసినట్లు తెలియవచ్చుచున్నది. త్యాగరాజుల వారు సుమారు 24,000 కృతులను, మిగిలిన యిద్దరు సుమారు 300 కృతులను రచించిరి. వీరు మువ్వురూ కూడా తమ యిష్టానుసారముగా ప్రాణములను విడచిరి.

త్యాగరాజస్వామి వారు మే 4, 1767న జన్మించిరి. వీరి గురువులు శ్రీ శొంఠి వేంకటరమణయ్యగారు. చిన్నతనముననే తండ్రిని పోగొట్టుకొనిరి. ఉంఛవృత్తి ననుసరించి అతి సామాన్యమైన జీవితము గడుపుచుండిరి. 96 కోట్లు రామనామమును జపించి శ్రీరామ సాక్షాత్కారము పొందిరి. దివ్యనామకీర్తనలు, ఉత్సవ సంప్రదాయ కీర్తనలు, ప్రహ్లాద భక్తి విజయము, నౌకాచరిత్రము ను సంగీత నాటకములను కూడా రచించిరి. స్వామి వారు తెలుగులోని తియ్యదనాన్ని స్పష్టీకరించారు. వీరి కృతులలో భావగాంభీర్యము, ఆవేశము, ప్రకృతీ భావము, భక్తిభావములు నిండివుంటాయి. వీరికి ప్రాసమీద మోజు హెచ్చు. అనుకున్న విధంగా పదజాలములు సరియైన స్థలములలో స్వరమాధుర్యములతో చక్కగా కుదిరివుంటాయి. మహత్తర సంగీత విద్యయందు, భక్తిని మేళవించి, అధ్యయనము చేసిన వారే నాదోపాసకులనీ, అట్టి యుపాసన వలన జీవన్ముక్తులగుదురని, ఆ భావములో ఎన్నియో కీర్తనలను రచించిరి. శ్రీ త్యాగయ్యగారు 80వ ఏట ప్రభవనామ సంవత్సర పుష్య బహుళ పంచమి నాడు పరమపదించిరి.

శ్యామశాస్త్రి గారు 1762వ సంవత్సరమున జనియించిరి. వీరి తల్లిదండ్రులు ముద్దుగా 'శ్యామకృష్ణ' అని పిలుచుచుండిరి. వీరు తమ మేనమామ యొద్ద సంగీతము నభ్యసించిరి. ఒకరోజు కాశీ నుండి దక్షిణాదికి వెళ్ళిన ఆంధ్ర సంగీతపండితులు శ్రీ సంగీత స్వామిగారికి శ్యామశాస్త్రి గారింట భిక్ష జరిగెను. శ్యామశాస్త్రిని చూసి నీ మరుక్షణము గొప్ప సంగీత విద్వాంసుడగునని ఆశీర్వదించి, తాళశాస్త్ర, రాగశాస్త్రములను క్షుణ్ణముగా నేర్పించిరి. శ్యామశాస్త్రి గారికి ఆనందభైరవి రాగము ఎక్కువ ప్రీతికరమైనది. ఆరాగములోను, చాపుతాళములలోను ఎన్నియో కీర్తనలు రచించిరి. మధుర మీనాక్షిని స్తుతించుచూ తొమ్మిది కీర్తనలను రచించిరి. భార్య గతించిన ఆరవ దినమున వ్యయ సంవత్సర మకరమాస శుక్ల దశమినాడు (6-2-1827) దేహమును విడచిరి.

ముత్తుస్వామి దీక్షితులు 1775వ సంవత్సరమున జన్మించిరి. ముత్తుకుమారస్వామి అనుగ్రహమున పుట్టినందువలన "ముత్తుస్వామి" అను నామము బడసిరి. చిదంబరనాథయోగి అను సంగీతవిద్వాంసులు శ్రీవిద్యా ఉపదేశము గావించిరి. గంగలో నిలబడి జపము చేయుచుండగా జగన్మాత ప్రత్యక్షమై చిన్న వీణను చేతికిచ్చినదట. వీరు షోడశ గణపతి కృతులు, నవగ్రహ కృతులు, నవావర్ణ కృతులు, పంచలింగస్థల కృతులు, తానవర్ణములు, రాగమాలికలు, లక్షణ గీతములను రచించిరి. వీరు 1835వ సంవత్సరమున కృష్ణ చతుర్దశిన నిర్యాణమొందిరి.

మన సంస్కృతీ పరమైన సంగీతమును బహుముఖంగా వ్యాపింపచేయడం మన విధి.

*"You Only Need Experience, Established and Reliable Travel Service When You Fly, Why Not Try Us."*

FOR ALL YOUR DOMESTIC & INTERNATIONAL TRAVEL NEEDS PLEASE CALL

**RAMESH SAKARIA**

**FUTURES TRAVELS INC.**

IATA ATC

Complete Travel Service
260 5th Ave., Suite 1206, NYC, NY 10001
Office (212) 532-2180 • Res. (212) 343 /379 eve
Remember to Call Futures for Your Trip to Florida this Summer for Motel Accomodation

VRD SYSTEMS

CONSULTANTS

SPECIALIZES IN

IMS
CICS
IDMS

13 AGATHA DRIVE
EDISON
NEW JERSEY 08817
(201) 287-2189

DR. K.V . RAO
Flushing, New York.



## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, every month 20 interesting and thought-provoking questions will be listed and answers provided elsewhere in this issue. TFAS requests you to contribute to this forum. Your comments are appreciated...Ed.

1. "Caledonia' was the Roman name for which of the modern countries?
2. What is the difference between poisonous and venomous animals?
3. Which type of fishes are the fastest?
4. Who is the only jockey who rode on triple crown winners twice?
5. Did any body ' fly on machine' before Wright Brothers did in 1903?
6. Can you guess, how much it costs to advertise on T.V. in U.S.A.?
7. How mcuh nutrients are lost by preservation of vegetables?
8. Can apple trees be grown from the seeds in the fruit?
9. What is the tree that can ' rust '?
10. Amongst all trees, which has more chances of getting ' lightening '?
11. Can you guess the speed of Halle's comet, when it appeared on our sky?
12. Presently who is the richest man in USA?
13. Name the first and last states of Continental USA?
14. Does India have electrical typewriters? When did they start?
15. Human hair, what is the record for splitting hair into strands?
16. Who was presented with the largest wreath of flowers?
17. Who built Charminar of Hyderabad and when?
18. Is there any book written in blood?
19. Which country ahs the largest army ( not navy or air force)?
20. The largest postal system in the world is........?

(Answers on page no. 30)

Answer to the"PROBLEM of the month"of last month

Q : What are the two words in English, that can be used as a noun, as a pronoun, as an adverb and as a proposition ?
A : The words 'up' and 'down' !

Question of the month : (Answer in next month issue)
The following places : Delaware, Hawaii, Indiana, Oklahoma, and North Dakota,have something in common in their names. WHAT IS THAT ?


# CORAL & JADE NOVELTY
## 80-35, 159TH ST., JAMAICA N.Y.11432
## 22KT JEWELRY FROM MADRAS,DELHI & LONDON

BANGLES: GOLD,PEARLS, MEENA
EAR RINGS, PENDANTS RING SET
ALSO SETS IN PRECIOUS STONES
MANGALSUTRAS, VARIETY OF
JHUMKA EAR RINGS AND
**WEDDING SETS**

PRESENT PRICES FROM $15.70 TO $19.50 PER GM.

OM PENDANTS WITH LAXMI,DURGA
GANESH, HANUMAN, SAI BABA ETC.
BABY RINGS & CHAINS, GENT'S RINGS
ALL PURPOSE CHAINS, AND MANY
MORE TO CHOOSE FROM

**24 KT BANGLES & CHAINS**

ALL READY TO WEAR JEWELRY

## FASHION JEWELREY SETS (G.P)

WITH RICE SHAPE PEARLS, COLORED CUBIC ZIRCONIA, CRYSTAL SETS
SETS WITH SEMI PRECIOUS STONES & MANY NECKLACE DESIGNS
OVER 100 DIFFERENT KIND OF EAR RINGS TO CHOOSE FROM

OPEN 7 DAYS BY APPOINTMENT ONLY

**SHANTA BHAT** (718) 591 5154
APPROX. 3 MILES FROM HINDU TEMPLE, FLUSHING.

MAIL ORDERS ACCEPTED.

గతుకుల రోడ్డుమీద గతి తప్పకుండా సైకిల్ మీదొచ్చి ఆయాసపడిపోతూ పోస్టుమేన్ మురళికి ఎయిర్‌మెయిల్ కవరందించేడు.

'అమ్మా ఈ స్టాంపులు నాకియ్యవే' పదేళ్ళ మురళి కవరుని అమ్మకిచ్చేడు. ఆమె కుటుంబ రావుగారికిచ్చింది. పెద్దపల్లి కుగ్రామానికి ఎయిర్‌మెయిల్ రావడం అదే మొదటిసారి.

పెద్దమ్మాయి సీత పెళ్ళి సమ్మంధం బాపతు వుత్తరం అని నూహించిన కుటుంబరావు గారు ఆత్రంగా కవరు చించేరు. అతని కళ్ళు సిల్కుపేపరు మీద ముత్యాల్లాంటి తెలుగులిపి మీద పరుచుకున్నాయి. 'స్టేట్స్ నించి అమ్మాయిని చూసుకుందికి వస్తున్నాం. వీలైన ముహూర్తం రాయగలరు'—నవీన్.

నిరుద్యోగికి వుద్యోగం దొరికినంత సంబర పడిపోయారు కుటుంబరావు. పెద్దకొడుకు భాస్కరరావు చెల్లెలిమీద అప్పుడే చెణుకులు విసురుతున్నాడు. అతని మట్టుగ అతనికి అప్పుడే న్యూయార్కు వీధుల్లో క్యాష్‌మార్కు ఫేముతో తిరుగుతున్న పగటికలలు!

మురళి ఆల్బమ్‌లో స్టాంపులు అంటించే శాడు. ఎర్రపెద్దంచుగల అమెరికా స్టాంపులవి.

పెళ్ళికూతురు 'సీత' అనే అందాలబొమ్మ సంగతి వేరే చెప్పనక్కర్లేదు. గాలినూదిన బెలూన్‌లా తేలిపోసాగింది. అమెరికాలో ప్రతి వాళ్ళకీ కారు వుంటుందిట! లక్షల ఆస్తులుట! ఆధునిక సదుపాయాలుగల భవంతులుట! భవిష్యత్తులోకి పిచ్చిగా పారిపోయింది సీత. ఇంతా చేస్తే ఇరవై ఏళ్ళు నిండని లేత మొహం, పిడికెడంత నడుం, సివరంత వయ్యారం, పెసర గింజంత బ్యూటీస్పాటూ ఆటూఇటూ. చేతులకు ఎర్రని రంగుగాజులు, గోళ్ళకు ఎర్రరంగు, ఎర్రని పట్టుపరికిణీ, దానికో నీలం అంచూ, బిగువైన వక్షోజాల్ని దాచలేని పిటపిటలాడుతున్న ఎర్రని జాకెట్టూ, గుండ్రని మొహంమీద తలంటు పోసుకున్న ముంగురుల దోబూచులాట, నుదుట ఎర్రని తిలకం, జడలో నిర్లక్ష్యంగా తురిమిన ఎర్రగులాబీ, చకచకా తిరిగే చక్రాల్లాంటి కళ్ళూ...నిజానికి ఆ తెలుగువెలుగుల అందాన్ని ఆస్వాదించడానికి అమెరికా కాదు ఖండాంతరం నించి వచ్చినా సబబుగానే వుంటుంది.

సంస్కారాన్ని పుణికిపుచ్చుకున్న కుటుంబం కుటుంబరావుది. గుడిసెల్ని, పచ్చని పొలాల్ని గిరిగీసుకున్న రమణీయ ప్రకృతి పెద్దపల్లిది. సంస్కరించబడ్డ ప్రకృతిలో పెరుగుతున్న రంగుల సీతాకోకచిలక సీత!

ఉత్తరం అందుకున్న కుటుంబరావుకి మరేం తోచలేదు. పెళ్ళివారికి ఎలా జవాబివ్వాలి? పెళ్ళిచూపులు ఎలా నిర్వహించాలి? అమెరికా పద్ధతిలోనా? తెలుగు సాంప్రదాయంలోనా? పిల్ల సుఖపడుతుందన్నది ఖాయం. పోష్ ఏరియాలో నివాసం... విలాస యాత్రలూ, విమాన ప్రయాణాలూ... సీత అదృష్టవంతురాలు. అన్నయ్య వరహాల్రావు చెబితే పేపరుచూసి 'ఆదర్శ వివాహం-కానీ కట్నం వద్దు' అంటే విసురుదామని విసిరిన రాయి. ఇలా తగిలింది! ఏ పుట్టలో ఏ పాముందో ఎవరికెరుక? కవి వూరికే అన్నాడా 'పెళ్ళిళ్ళు స్వర్గంలోనే జరిగిపోతాయి' అని. కుటుంబరావు ఈగల్లాంటి ఆలోచనలతో స్వర్గంలో తేలిపోతున్నాడు. తెలుగు సాంప్రదాయాన్ని పుణికిపుచ్చుకున్న కుటుంబరావుని మెచ్చనిదెవరు? నచ్చనిదెవరు? పెద్దపల్లి గుప్పు మంది. సీతకి పెళ్ళయిపోతోందన్న హడావుడి. పాతిక ఎకరాల పల్లపు మాగాణి మీద సంవత్సరం తిరిగేసరికల్లా లక్షకి తక్కువరాని లకారాల్ని ఇనప్పెట్టెలో దాచేరు కుటుంబరావు. 'అనవ రానికే నీళ్ళు' అనే పొదుపైన జీవితం గడిపే నిరాడంబర జీవి. పల్లె ప్రజల చేతుల్లో గీతల్ని పొడుచేసే కుళ్ళు రాజకీయాలకు దూరంగా వున్న కుటుంబరావు పెద్దపల్లి తలలో నాలుక కాబట్టే సీత పెళ్లివార్త పలకరింపుల వూసులతో వూరు మునిగిపోయింది.

అప్పటికప్పుడే కుటుంబరావు అమెరికా చరిత్ర వూరి జనానికి హరికథలా చెప్పడం మొదలెట్టేడు. పురోహితుడు పంచాంగం పట్టు దులిపేడు. రామినాయుడు ఫర్నిచరు కొనడానికై పట్నం ప్రయాణం కట్టేడు. 'మళ్ళీ జవాబొస్తే ఎంచక్కా పెదపెద్ద అమెరికా స్టాంపులు' మురళి చిన్నారి మొహంతో నాన్నారిని అడుగుతున్నాడు. కుటుంబరావుగారి కుటుంబం భవిష్యత్తుమీద సుందర హర్మ్యాలు నిర్మించు కుంది.

* * * * *

కుటుంబరావుగారిల్లు ఫేషన్ పెరేడ్‌లా వుంది. కుటుంబరావుగారు అన్నయ్యిచ్చిన సూటూ బూటూ వేసుకున్నారు. టై కట్టుకున్నారు. విదేశీ అల్లుడు కానీ కట్నం అక్కర్లేదన్నా ఆరు లక్షలు అందజేద్దామనే తపనా, ఆరాటం అతనిలోవుంది. ఇంటి మేట్ స్ప్రే చేసుకున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే తనే పెళ్ళి కొడుకులా తయారయ్యేరు. వందకు పైచిలుక కాసెటున్న స్టాండు, శాస్త్రీయ లలిత సంగీత మాధురులతో వుక్కిరిబిక్కిరి అవుతోంది. అందులో నల్లక్లాకిల్లా వున్న 'డిస్కో స్పెషల్' గమ్మత్తయిన స్టీరియో ధ్వనిస్తోంది.

గుమ్మంలో అడుగుపెడుతూ పెళ్ళికొడుకు నవీన్ ఎలక్ట్రానిక్ వాచి చూసుకొని తన పంక్చువాలిటీకి తనే మురిసిపోయేడు. పెళ్ళిచూపుల కోసం అమెరికానించి పెద్దపల్లికి నిర్ణీతమైన సమయంలో చేరిన గర్వం కించిత్ అతనిలో కల్గిన మాట వాస్తవం. పెద్దపల్లి వాతావరణానికీ, కుటుంబరావింటి వాతావరణానికీ తేడా స్పష్టంగా వుంది. నీరూ, పాలూ వేరుచేయగల హంసలా నవీన్ ఆ సంగతి కనిపెట్టేడు. మారుమూల పల్లెకి వచ్చినట్టుగాలేదు. అమెరికాలో ఎవరో గెస్టు ఇంటికి వెళ్ళినట్టుగా వుంది. నవీన్ డాడీకి ఢిల్లీలో ఏ విదేశాంగమంత్రిగారింటికో పెళ్ళి చూపులకు వెళ్ళినట్టుగా వుంది. కుటుంబరావు అలా ఏర్పాట్లు చేశారు.

సీతలో జంకూ బెదురూ లేవు. కూలింగ్ గ్లాసెస్ తీసి 'హాయ్ మైసెల్ఫ్ సీతా వడగళ్ళా' అని పరిచయం చేసుకుంది. ఇంటిపేరులా ఆమె మాట వడగళ్ళ వానలా వుంది. లిప్‌స్టిక్ పెదాల్ని గమ్మత్తుగా త్రిప్పింది. బుగ్గ కింద కాటుకమచ్చ లేదు. బుగ్గం ఖర్మ కంట్లోనూ లేదు. ఎర్రని బుటియా మేక్సీ వేసుకుంది. ఆ వెలుగు సీత మొహంమీద పరుచుకుంది.

టేబిల్ మీద గడ్డపెరుగు లేదు. ఐస్‌క్రీం కప్పులున్నాయి. నెయ్యి, తేనెరాసిన ఇడ్లీలు లేవు. క్రీం అద్దిన కేక్కూ, బిస్కట్లూ వున్నాయి. టేబిల్ క్లాత్ బిస్కత్తుల రంగులో కలిసిపోయింది. 'నిరజాజి' మార్కు అగరొత్తుల వాసన గుభాళిస్తోంది. విండోకర్టెన్సుమీద సెంటు అద్ద బడింది. పిల్లతిమ్మెర గదిలో వుండిపోయింది.

పెళ్ళికొడుకు నవీన్‌ని, పెళ్ళికూతురు సీతని ఏకాంతంగా వదిలి ఇల్లు చూపించే నెపంతో నవీన్ డాడీని పెరట్లోకి తీసికెళ్ళేరు కుటుంబరావు.

గదిలోవున్న వాళ్ళ మదిలో భిన్నధృవాలున్నాయి. తెలుగుతనం ఆశించిన నవీన్, అమెరికా ప్రేమలో పడ్డ సీత. నెలరోజులుగా కుటుంబరావు సీతకి నూరి పోశాడు. మువ్‌మెంట్స్ కోసం పట్నంనించి బ్యూటీ క్లినిక్ లిల్లీని తెచ్చి ట్రయినింగిప్పించేడు. షిడ్నీ షెల్డనూ, మామూ బైరదూ ఏమేం రాసారో చెప్పేడు. విక్టోరియా ఫాల్సూ, వాటర్‌గేట్ తగువూ, అమితాబచన్ రాజకీయాల్లోకి రావడం వగైరా చెప్పేడు, పెళ్ళి కొడుకు మనోగతిని బట్టి ఏం ప్రశ్నలు వేస్తాడో నని. చలాన్ని, గుడిపాటిని, ఉత్పలని చెప్పలేదు.

## స్వపరిచయం



'గతి' కథను పోటీకి పంపడానికి ముందు మెచ్చుకున్న పాఠకులు 1) నా శ్రీమతి విజయశ్రీ, 2) స్నేహితుడు, రచయిత శ్రీ మధు చక్రవర్తి. సాహిత్య పరంగా నన్ను ప్రోత్సహించిన వారిలో శ్రీ గణపతిరాజు అచ్యుతరామరాజు (విశాఖసాహితి అధ్యక్షులు) ముఖ్యులు. శ్రీ ఘండికోట వారి రైల్వే కథలంటే నాకిష్టం. కొత్తప్రదేశాలు చూడ్డం సరదా కాబట్టే, వాల్తేరు డీసెల్ లోకోషెడ్‌లో మెకానికల్ చార్జిమెన్ వుద్యోగం కాబట్టే దేశం నాలుగు మూలలా చూసేను. ఈమధ్యే మూడో పుట్టినరోజు జరుపుకున్న పసిపాప 'సంతోషి' మా ఇంట్లో మధూలిక! నా రచనల్ని మెచ్చుకునే రచయిత శ్రీ గవర ఈశ్వర్రావ్. మినీకథలంటే విపరీతమైన అభిమానం.

—గుడిమెట్ల గోపాలకృష్ణ,
విశాఖ

# గతి

గుడిమెట్ల గోపాలకృష్ణ



నవీన్ సీత మొహంలోకి సూటిగా చూశాడు. అందమైన పెదాల్ని లిప్‌స్టిక్‌తో పాడు చేసుకుంది అను కున్నాడు.

శ్రీ శ్రీ సంగతి అడిగేడు. జాతిని మేల్కొల్పిన నవయుగ వైతాళికుడు కదా అన్నాడు. 'వూ' అని వూరకుంది సీత. సాహిత్యంమీద శ్రద్ధలేదు కాబోలు అనుకున్నాడు నవీన్. కాశీ పట్నం తెలుసా? అనడిగేడు. వెళ్ళలేదు అంది సీత!

'డాడీ అంతా కల్పితమైన వాతావరణం. తెలుగు తనం లేనేలేదు. మనం అంతదూరం దేన్ని ఆశించి పల్లెటూరి సమ్మంధం అని ఆశించి వచ్చేమో అది వీళ్ళ దగ్గర మచ్చుకైనా లేదు. విదేశీ వ్యామోహంలో వున్నారే గాని తెలుగు సంప్రదాయాన్ని మర్చిపోయేరు' నవీన్ డాడీతో గుసగుసలాడ్డం మధ్యవర్తిగా వున్న వరహాలావు విన్నాడు. గోడలకు చెవులుంటాయి మరి! విని వూరుకో లేదు.

వారంరోజుల్లో వరహాలావిల్లు 'గృహమే స్వర్గసీమ' లా తయారైంది. వర్ధనమ్మ 'ఇంటికి దీపం ఇల్లాలే'లా తీర్చిదిద్దబడింది. 'బాపు బొమ్మలా' వసంత తయారైంది. నందకు పైచిలుకు విదేశీ పాప్ మ్యూజిక్ క్యాసెట్లతో సతమతమౌతున్న క్యాసెట్టు స్టాండులో నల్ల కాకిలా అప్పుడెప్పుడో మద్రాసులో కొన్న మంగళ ప్రద మైన 'సన్నాయివాద్యం' క్యాసెట్టు వుంది. అది టేప్‌రికా ర్డరులో మెలమెల్లగా తిరిగి ధ్వనించింది.' వరహాలావు కోరిన మీదట పెళ్ళి చూపులు జరిగేయి. జీన్స్‌లో తిరిగే వసంత కంచిపట్టు చీరలో మెరిసిపోతోంది. విదేశీ మద్యాల్లో బతికే వరహాలావు వూరవేసిన వుసిరి కాయలు నమిలేడు

పెళ్ళిచూపులు జరిగేయి. 'ఏ సంగతీ వెళ్ళి వుత్తరం రాస్తాం' అని నాన్చకుండా 'ముహూర్తాలు నిర్ణయించండి' అని నవీన్ కుండబద్దలుకొట్టే నట్టు చెప్పేడు. వసంత అతని గుండెల్లో గూడు కట్టుకుంది.

* * * *

గతుకుల రోడ్డుమీద గతి తప్పకుండా పోస్టు మేన్ వచ్చి మురళికి కవరందించేడు. అది విదేశీ స్టాంపులగల కవరుకాదు. అలా అని ఆ స్వదేశీ స్టాంపులు మురళి ఆల్బమ్‌లో లేవు. లేకపోయినా ఆ కవరుని తల్లిమీదకు గిరాటేసి ఆడుకుందికి పారిపోయేడు మురళి.

'మీ సంబంధం చేసుకోలేకపోతున్నందుకు విచారిస్తు న్నాం— నవీన్. రిగ్రెట్ కార్డు చదివిన నిరుద్యోగిలా ఫీలయ్యేరు కుటుంబరావుగారు. వాళ్ళకి ఎందుకు నచ్చ లేదో అంతుపట్టలేదు. జవాబులన్నీ చెప్పినా సెలెక్టుకాని నిరుద్యోగిలా వుంది అతని పరిస్థితి. కుటుంబరావుగారి భార్య రాజేశ్వరమ్మగారు' 'అక్కడ వాడికెవత్తో వుందిట! ఇంకానయం తెలీక పడిపోయాంకాదు' అని వూరంతా టాంటాం కొట్టేంది.

పెద్దపల్లి సంతోషించింది సంబంధం తప్పిపోయినం దుకు. వసంతకి ఆనందంగా వుంది అమెరికా పోతున్నం దుకు. నవీన్‌కి తృప్తిగావుంది తెలుగుపిల్లని పరిణయ మాడినందుకు. సీతకి ఆనందంగా వుంది అమెరికాలో వున్నా తెలుగు ప్రశ్నలడిగిన మొగుడు రానందుకు. వరహాలావుకి ఆనందంగా వుంది ట్రిక్ ప్లే చేసి నందుకు.

కుటుంబరావుగారికీ, నవీన్‌కీ, నవీన్ డాడీకి. వసంతకీ, సీతకీ తమతమ మనసుల 'గతి' తెలుసో తెలీదో మరి!! కాలచక్రం మాత్రం నిరంతరం గతి తప్పని కక్ష్యలో తిరుగుతోంది.

## ప్రాణస్పందన - శ్రీనగేష్
FLUSHING, NY

ప్రాణం
ప్రాయం లేనిది
పుట్టే బిడ్డలో
గిట్టే వృద్ధుల్లో
పరుగిడే కుక్క పిల్లలో
పాడే పిట్టలో
నడిచే పశువులో
నర్తించే నెమలిలో
అంతటా ఒక్కటే ప్రాణం
అందరినీ నడిపేది ఆ జీవం
ప్రాణం నిలిచేది
కొందరిలో కొన్నేళ్ళయితే
కొన్నింటిలో క్షణం
పక్షులు ఎగిరి పోయే
ప్రాణాల్ని పట్టనూ లేవు
ఈదే చేపలు ఉంకి పోయే
జీవాన్ని నిలపనూ లేవు
చైతన్యంలో
క్షణం మునుపు కదలాడిన
దేహం
నిర్జీవమవుతుంది
ప్రాణం పోయిన మరుక్షణం

## న్యూ జెర్సీలో సంగీత మూర్తిత్రయ దినోత్సవములు - మార్చి 29, 1986

తెలుగు కళా సమితి, తెలుగు సాంస్కృతిక కేంద్రము జంటగా నిర్వహించిన ఈ ఉత్సవాలకు సుమారు 150 మంది విచ్చేశారు. డా. వేణుగోపాల్ గారు పూజ చేయగా, డా. మండూరు లక్ష్మయ్య గారు సభికుల నాహ్వానించారు. 'వాతాపి గణపతిం భజే' కృతితో ప్రారంభమయి, పంచరత్న కీర్తనలనంతరము, శ్యామ శాస్త్రుల స్వరజతితో ముగిసిన సంకీర్తనలలో సుమారు 15 మంది పాల్గొన్నారు. అనంతరం Nirupama Somasundaram, Srividya Nagaraj, Jameela Maret, Anu, Arvind, Sapan Polepalli, Mohan Gurunathan, Srirekha Dayanidhi, Usha Munikutla, Susuma Mangipudi, Ganesh Ramanarayanan, Anjali Vishwanathan, Nitya Ramanan, Madhuri Roy, Leena & Aruna Krishnan, Lalitha Narayanaswamy, Aruna Subrahmanyam, Usha Raghunathan, Nitya Srinivasan, Sudha Ayyala, Anupama Gopalan Dilip Nambiar మున్నగు 25 మంది చిరంజీవులు గాత్ర, వాద్య సంగీత కీర్తనలలో పాల్గొన్నారు. భోజనానంతరము శ్రీమతి Pattu Rajagopalan గారి కచ్చేరి 45 నిమిషాలు సాగింది. ఆమెకు వత్సలా గబ్బూర్ వయొలిన్ మీద, శ్రీ Krishna Kumar మృదంగంపై సహకరించారు. అనంతరం పెద్దల గాన కార్యక్రమములో Prabha Raghunathan, Kalpana Iyengar, Padma Srinivasan, Vatsala Gabbur, Chitra Ravi, Sashi Nandakumar, Rajeswari Laxminarayanan, Amba Rao, Hyma Nibhanupudi, Sankara Rao Polepalle, Mani, Adrian, T. Natarajan, Shyam and Kamala Natarajan మున్నగువారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమమునకు విందు సమకూర్చిన Kamakshi Krishnan, Prabha Raghunathan, Alamelu Sastry, Bharati Venugopal, Aruna Vallabhaneni, Aruna Mangipudi, Mrs. Bapineedu, Madhavi Polepalli గార్లకు కృతజ్ఞతలు. ఎవరినైనా మరిచిపోతే క్షమార్హులము. Special Thanks to Mrs. Das, Dr. Chary & Ramanath and Savithri Jonnada and scores of others.

"నిజంగా ఇది బంగారం నెక్లేసేనాండీ?" అడిగింది భార్య.
"నీకు అనుమానంగా వుంటే చెప్పు- ఇచ్చేసి ఆ పాతిక రూపాయలు తెచ్చేస్తా" చెప్పాడు భర్త.
—ఎస్. జయలక్ష్మి, ఆదోని

విలేకరి మంత్రితో: మీరు మురికివాడల నిర్మూలనకు ఏమి చర్యలు తీసుకొంటున్నారు?
మంత్రి: మురికివాడల్లో వున్నవారందరికీ సెంటు సీసాలు పంచిపెడదామనుకొంటున్నాము.


# INDIA BAZAAR

FOR FINEST INDIAN GROCERIES & LATEST TELUGU VIDEO MOVIES

VISIT US AT

## INDIA BAZAAR

NEW YORK
42-65 Main St., Flushing, N.Y. 11355
(718) 358-5252
OPEN 7 days 10:00 AM to 7:30 PM

NEW JERSEY
170 South Main St., Metuchen, N.J. 08840
(201) 549-8444
Tue-Fri 2:30 PM-7:30 PM
Sat-Sun 11:00 AM-7:30 PM (Monday closed)

204 Hudson St., Hoboken, N.J. 07030
(201) 653-8116
Mon-Fri 4:00 PM-8:30 PM
Sat-Sun 10:00 AM-7:30 PM

## GANESH GROCERIES

72-26 37th Ave., Jackson Heights, N.Y. 11372
(718) 458-7100
OPEN 10:00 AM to 7:30 PM, closed Tuesday

42-75 Main Street, Flushing, N.Y. 11355
(718) 961-9311
OPEN 10:00 AM to 7:30 PM, closed Monday

COME TO OUR STORES WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS

Mail orders shipped everyday by UPS/cod

# GANESH GROCERIES

ABOUT OUR RELIGION

Dr. VENKAT N. KANUMALLA
Flushing, New York.

## PRAPATTI (SELF-SURRENDER)

Many times we say to the Lord that we are His servants and surrendered souls at his feet by saying SARANU ( ). But are we really surrendered by merely saying so? Let us see the qualities of a TRUELY surrendered soul.First and foremost, a person desirous of surrendering to the lotus feet of the Supreme Lord Narayana will surrender at the blessed feet of an Acharya. He will worship all the other devotees of the Lord as he would do in the case of his spiritual master. He will never doubt the teachings of the great Acharyas of the past. He will never become a slave to his senses. He will repeatedly read the scriptures dealing with the greatness of the Lord, His incarnations and His sportive deeds (Leela). He will firmly believe that by the grace of his Guru only, he can get rid of the slavery to his senses. He will not only relish chanting the names of the Lord but equally so in chanting the names of His devotees as Narada, Ambarisha, Prahlada and others. He firmly believes that he can attain the Lord very easily by serving the devotee's of the Lord and that he can never be saved unless he serves the Lord and His devotees; however wise he may be.

He will not associate with the following persons - those who look upon the consecrated images of the Lord as simple stones; those who consider their spiritual perceptor as a mere human being; those who discriminate the great devotees of the Lord as high and low according to the caste of their birth and lineage; those who treat the holy waters taht was used to wash the feet of the Lord and as such has the power to purge a human being off all sins as just another sort of water; those who consider the sacred chantings and specific mantras as some mere composition of sounds; and those who consider the Supreme Lord Narayana as one not higher than the many Devas of the heavens - for the abouve persons are fit only to dwell in the infernal regions and cannot even aspire for the mercy of the Lord.

He who has surrendered at the feet of the Lord ( whole-heartedly surrender, i.e. TRIKARANA SUDDHI - in mind, in speech and in actions) will never plan and desire a future; for that future he as laid at the mercy of His disposal. Even the least anxiety felt about his future will mean only a hypocrisy of his surrender. He will not perform his duties or will ever regard them as a means for achieving the worldy ends nor will restrain himself from performing such duties as ordained for the state of his life ( Like householder or a renounced person).

He will lead a life with great discrimination as to who his friends are and who are his enemies and indifferent ones. The other surrendered souls are his only friends. Those who hate God are his enemies and the worldly ones are the indifferent ones. His heart will rejoice at the very sight of his friends as though he has come across great treasures. At the sight of his enemies his heart will tremble as though he has come across venomous snakes and cruel tigers. He will never bother about the indifferent ones as he would in the case of stones and logs that come across his way. He will aspire for the spiritual illumination athat will confer on him through his association with friends and he will avoid athe company of his enemies and will ignore the indifferent ones. He is always confident that the All-Mericful Lord is ready to supply all that we need even without our asking for and to that end will never beg of his enemies or the indifferent ones for his personal needs.

I always wonder whether the word SARANU which I say so often to my Lord is coming from the tip of my lips or from the core of my heart. How about you??????????????????????????????????????????????????????????????

INVESTING IN STOCKS, BONDS & TAX SHELTERS

RAM KOLLURI

CERTIFIED FINANCIAL PLANNER

**CAN HELP YOU TO CONSTRUCT AND MANAGE AN INVESTMENT PORTFOLIO TO SUIT YOUR FINANCIAL OBJECTIVES.**

PLEASE CALL (609) 683-4488

KOLLURI FINANCIAL CONSULTANTS, INC.
234 NASSAU STREET, PRINCETON, NJ 08542.

# విప్లవ పురాణం

సియస్సీ మురళి

నేనేదో పనిమీద లక్నో వెళ్ళినప్పుడు మా తెలుగుదేశంలో విప్లవం వచ్చిందని హిందీ పేపర్లో వార్త వేశారు. చిన్నప్పట్నుంచీ విప్లవం రావాలని, విప్లవం మీద మూడు నాలుగు పుస్తకాలు రాసి, డజన్ల కొద్దీ గీతాలు పాడిన వాడ్నవడం మూలాన ఇన్నాళ్ళకు విప్లవం వస్తే, ఈ వేళప్పుడు నా తెలుగు గడ్డను వదిలి ఇంత దూరంలో వుండి పోయానే అని మనసు చివుక్కు మనడంతో వెంటనే మిగిలిన కార్యక్రమం అంతా రద్దు చేసుకుని తెలుగు రైలు ఎక్కి రాజధానికి వచ్చేశాను.

గుర్తు పట్టలేనంతగా మారిపోయింది ఊరు. ఇళ్ళు, ప్రభుత్వ కార్యాలయాలు, కార్లు, రిక్షాలు, మనుషులు ఎవర్ని చూసినా ఎరుపు రంగే. రోడ్డు పక్కన వున్న చెట్లకీ, దీప స్తంభాలకీ పాతకాలంనాటి అధికార్లకి చిన్న చిన్న చెడ్డీలు తొడిగి, నెక్ టైలతో వేలాడ దీశారు. ప్రతివాడూ పేరు మార్చేసుకున్నాడు. నాకు తెలిసున్న రెడ్లు, చౌదర్లు, రావులు, శర్మలు, శాస్త్రులు అందరూ ఇప్పుడు తెలుగు అని పేరుకు చివర తగిలించుకున్నారు. మా సంజీవ రావు సంజీవ తెలుగు అనీ, సత్యనారాయణరెడ్డి సత్యనారాయణ తెలుగు అనీ, సుబ్బారావు సుబ్బా తెలుగు అనీ, వెంకటనాయుడు వెంకట తెలుగు అనీ, యిలా...

ఎందుకయ్యా యిలా చేశారు అంటే ప్రభుత్వం ఆజ్ఞ అని చెప్పి నా పేరు పర్వతనేని రామారావు కాదు, పర్వతనేని రామా తెలుగు అని మార్చేశారు.

మా తెలుగుదేశంలో ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఓ మాదిరిగా పని చేసే అలవాటు. ఇప్పుడలాంటివన్నీ కొంతకాలంపాటు పని చెయ్యడం మానేసి, ఏ పని చెయ్యకపోతే ప్రజలకు రోజుగడవదో ప్రజావాణి చెప్పినప్పుడే తిరిగి పని చెయ్యడం మొదలు పెట్టాలని ప్రభుత్వం ఆజ్ఞ యిచ్చి అజ్ఞాతవాసంలోకి వెళ్ళిపోయింది.

ప్రజావాణి కోసం ఉద్యోగస్థులందరూ ఎదురు చూస్తూ ఇళ్ళలోనే వుండిపోయారు. ఆస్పత్రులు, బస్సులు, పాల కేంద్రాలు, సినిమాలు వీటి ముందు మాత్రం ప్రజలు గుమిగూడడంతో అవి పని చెయ్యడం మొదలు పెట్టాయి. **M.L.A.**లకి, మంత్రులకి, ముఖ్యమంత్రికి ఎవరికీ కూడా ప్రజావాణి వినకపోడంతో వీరందరూ ఎవరికి తోచిన చోటికి వారు విప్లప సందేశం తీసుకు వెళ్ళిపోయారు.

ఈ విధంగా విప్లవం సంగతి ఆఖరికి మా తెలుగు పల్లెల్లో వున్న పేదోళ్ళందరి చెవినా పడింది. దాంతో వాళ్ళు సంబరంతో పండగ చేసుకుని, ప్రతి పల్లెలోనూ భూ సంస్కరణల కాలంలో సీలింగుల కంట్లో దుమ్ముకొట్టి భూమి రికార్డున్నీ తిరగరాయించేసిన పెద్ద మనుషుల ఇళ్ళకెళ్ళి, "బాబూ విప్లవం వచ్చిందం టున్నారు. మీరేమన్నా యిన్నారా" అని అడిగారు.

"ఔను. అచ్చిందనే యిన్నాం" అన్నారు వాళ్లు.

"అయితే ఇంక తవరు మా వాటా బూములు మాకు యిప్పించెయ్యాలన్నారు పేదోళ్లు.


అప్పుడు పెద్దోళ్ళంతా ఒకళ్లనొకళ్ళు చూసుకొని, "మీరు పొండిరా కామ్రెడ్లు" అని వాళ్ళకో కథ చెప్పారు. ఆ కథ సారాంశం ఏమిటంటే:

"భారతదేశం చాలా చాలా పురాతన దేశం. అస్సలు భూమి పుట్టకముందే భారతదేశం పుట్టింది. ఆ విషయం కావాలంటే ఏ భూమి పురాణంలోనో చదూకోచ్చు. తర్వాత పుట్టిన మిగిలిన దేశాలన్నింటింట్లోనూ సాలా గబుక్కున పాపం పెరిగిపోవడంతో దర్మానికి, దైవభక్తికి, పాపబీతికి ఇప్పుడు దేవుడికి మరో చోటు లేకుండా పోయిందా. అందుకని దేవుడు ఎంతో కనికరించి, చలికి కూడా లెక్క చెయ్యకుండా భారతదేశంలో వున్న హిమాలయాల్లో గడుపుకుంటూ వస్తున్నాడా. అసలు దేముడికి మొదట్నుంచీ పేదోళ్ళంటే చాలా ఇష్టం. గంపెడు పిల్లల్తో కలో గంజో తాగి గడుపుకొనే వోళ్ళంటే మా చెడ్డ స్నేహం దేవుడికి. రెండు పూట్లా బాగా తిని, త్రేవుమని తేన్చి, మాంఛి మాంఛి బట్టలు కట్టుకుని, కార్లెక్కి తిరుగుతూ, లంకంత కొంపల్లో వినోదంగా బతికే వాళ్లంటే దేవుడికి బొత్తిగా ఖాతరు లేదు. వెనకటికి శ్రీ కృష్ణపరమాత్మ ఏం చేశాడు. తాకట్టు పెట్టుకుందారంటే పెళ్లాం పుస్తెముక్కలు కూడా మిగలని కుచేలుడయ్యని ఆదుకున్నాడు. రాజ భోగాలను భవించే కౌరవుల్ని కాదని, అడవులట్టుకుని అడుక్కుంటూ, తిరుగుతూ, ఒక్క ద్రౌపది నెట్టుకుని గడుపు కుంటున్న పాండవుల పక్షం చేరాడు. (అడుగులంగా కూడా లేకుండా) ఆ పక్కన దుశ్శాసనుడు గాడు కట్టుకున్న ఒక్క చీర లాగేస్తుంటే లబోదిబోమంటున్న ఆడకూతుర్ని ద్రౌపదిని ఆదుకున్నాడు. అందువల్ల ఏ దేశంలో అయితే ఎక్కువ మంది పేదోళ్ళుంటారో అక్కడ దేముడికి నివాసం. విప్లపం వచ్చింది కదా అని ఇప్పుడు ఉన్నోళ్ళు లేనోళ్ళు సరి సమానంగా భూములు పంచేసుకుని, పేదోళ్ళు కాని దేశం అయిపోతే దేముడులేని దేశం అయ్పోదూ భారతదేశం. భారతదేశాన్ని దేవుడు కాని దేశంగా మార్చేస్తే తెలుగుదేశానికి చెడ్డ పేరొచ్చేస్తుంది. అందుకని ఇప్పుడే పంపకాలు అయ్యా ఒద్దులెండ్రా."

ఈ కథ విన్న పేదోళ్ళు, "అయితే బాబూ, భూములు పంచుకోడం ఎందుకు— పూర్తిగా మాకిచ్చేయండన్నారు . అలా అన్న మీదట ఉన్నోళ్ళు మరో కథ చెప్పారు. ఆ కథ సారాంశం ఏంటంటే:

"అస్సలు విప్లవం అంటే ఏంటంట? విప్లవం అంటే భూములున్నోడి దగ్గర భూములు తీసేస్కుని లేనోళ్లకిచ్చెయడంకాదు. విప్లవ పురాణం రాసిన మార్క్సు మహర్షి ఏం చెప్పాడూ అంటే అన్నిటికంటే ముందు ప్రతి దేశం బాగా అబిరుద్ది సెందిపోయి, పెట్టుబడి దారి దేశంగా మారిపోవాలి. అంటే టాపు నుంచి కింద దాకా ఒకటో, రెండో, మూడో అంతకీ తక్కువైతే ఓ డజనో, వందో మహా

ఈ కథలోగడ "ఆంధ్ర జ్యోతి"లో 'గ్రేస్ - ప్రోగ్రెస్' అనే పేరుతో పడింది. రచయిత కోర్కె మీద కథని "విప్లవ పురాణం" అనే అసలు పేరుతో ప్రచురిస్తున్నాము




వాల్సిందే''.

ఆ కథ విన్న పేదోళ్ళు " మన దేశంలో శానామందిమి అలానే బతుకుతున్నాం కద బాబూ. అందికే ఇప్పుడు యిప్లవం సేసుకుందా రనుకుంటున్నాం'' అన్నారు.

అంటే అప్పుడు పెద్దోళ్ళు, " ఓరి జిమ్మడ మీరు తెలుగు మీ రి పోతున్నా(రోయ్'' అని మరో కథ చెప్పారు. ఆ కథ సారాంశం ఇది:

అయితే ఒక వెయ్యో కుటుంబాలు దేశంలో పంటలు పండించే భూముల్తో మొదలెట్టి, వస్తువులు చేసే కర్మాగారాలు మొత్తం దేశం సర్వం సహా వనరులన్నీ ఆళ్ల సొంతం చేసేసుకుని, దేని క్కావాల్సొచ్చినా ఆళ్లే పెట్టుబడి పెడ్తా, మిగిలిన నాయాళ్లందరూ కూలోళ్లై పోతే, అప్పుడా కూలోళ్లందరికీ ఎంత మా(త్రవూ తినడానికి తిండి, కట్టుకోడానికి గోచీ గుడ్డ, ఉండేందుకు గుడిసెలూ కూడా లేకుండా దరి(ద్రంలో సిక్కుకు పోయి, మలమల మాడిపోయి గజగజ వణికిపోయి సావకుండా, బతక్కుండా, కుక్కల్లాగా, పందుల్లాగా, ఈగల్లాగా, దోమల్లాగా పిల్లల్ని యీనేసి, ఏంటో దరి(ద్రం-

ఎవడి కోసం యీ బతుకులని, మనసులు యిరిగిపోయి ఒక్కోడో బోదిసెట్టుకిందికి సేరిపోయి, గేనోదయం అయిపోయి, ఆ పైన యిప్లవం ఏర్పాటు వేసుకోవాలి. అంతవరకూ కుదరదు. కాదూ కూడాదూ అని సేసేసుకున్నారే అనుకో, పుబ్బలో పుట్టి మకలో మాడిపో

''ఏనాకటికి వోల్గా నదీ తీరంలో రష్యా అనీ, హోవాంగ్ హో నదీ తీరంలో సైనా అనీ, ఎక్టా, డాన్యూబ్ నదీ తీరాలు, ఆల్ప్స్ పర్వత కనుములూ వగైరాల మట్టూ చేరిన సెకోస్లవాకియా, పోలాండ్, యుగోస్లావియా, రూమానియా, అల్బేనియా అనీ యిలా కొన్ని కొన్ని ఊళ్లలో జనాలు మార్క్సురుషి రాసిన పురాణం పూర్తిగా సదూకోకండా, లెనినన్నీ, మావో అనీ కొంత మంది తెలివి తక్కువోళ్ళ మాటలు యిని, మన దేశంలో సాలా సాలా లేనోళ్ళున్నారు, ఇదే మంచి ముహూర్తం అని యిప్లవం సేసేసుకున్నారు. భూములున్నోళ్ళని పిల్సి, నాలుగు తగల్నిచ్చి అయి తీసేసుకుని, లేనోళ్ళని పిల్సి ఒరే కా(మేడ్లా— ఈటిని మీరందరూ కలిసి ఎగసాయం సేసి మీరు తిని నలుగురికి పెట్టి సుకంగా బతకండన్నారు. కాదూ కూడదన్న కలోళ్ళని కొంత మందిని బొందితో కూడా కైలాసానికి పంపించేసినట్టు కూడా చెప్పుకుంటారు. కొత్తగా భూము లొచ్చిన వాళ్ళందరూ ఓయీ సమిష్టి ఎగసాయం కూడా బాగానే వుందిరో అని ఆడు పనిసేస్తాడ్లే అని యీడూ, ఆడు సెయ్యకుంటే నానేటి సేసేదని మరోడూ కాళ్ళు నిగడదన్ని మంచాలెక్కేసి తొంగోడం మొదలెట్టారు. 'మీరు మా(త్రం సేసేదేంటి. ఈడొచ్చి పడుకోండెహె' అని వాళ్ల ఆడోళ్లని కూడా పురెత్తించేసే వోళ్ళు. ఈయిదంగా పన్లెగ్గొట్టే వోళ్ళు ఎక్కువయ్యేసరికి పంటలు తగ్గిపోయి యిప్లవ మం(త్రాలు సతికిన నాయకునికి గుండె బేజారెత్తి పోయింది. దాంతో ఆళ్ళు ఈ ఎగసాయాలు సెయ్యాల్సినోళ్ల మీద కాపలా కుక్కల్ని ఎట్టేశారు. ఎవుడు పనిసెయ్యడో సెప్తే మీకు ఎగ(స్ట్రా ముట్టసెప్తారన్నారు. పనోళ్ళు మా(త్రం తక్కువ తిన్నారేం. కాపలా కుక్కలకి సుక్కల్లాంటి ఆడ కూతుళ్ల సేత బాగా నాటు సారా పట్టించీవోళ్ళు. అబిరుద్దంటే ఒక ఎగసాయం మా(త్రమే కాదు గదా. పరి(శ్రమలు ఎట్టించద్దూ. పరి(శ్రమనగానే

## శేషేంద్ర జ్వాలం

ఒక అందమైన పొయెం అంటే
దానికి ఒక గుండె ఉండాలి
అది కన్నీళ్ళు కార్చాలి
క్రోధాగ్నులు పుక్కిలించాలి
పీడితుల పక్షం అవలంబించి
మనిషి రుణం తీర్చుకోవాలి
కాలపు బరువుల్ని మోయాలి
బ్రతకడానికి పద్యం ఒక కోట
బురుజు కావాలి
పద్యం మనిషి విజయానికి
ఒక జెండా అయ్
ఎగరాలి

శేషేంద్ర

బాగా పెట్టుబడి కావాలి గద. అందుకని నాయకులేం చేశారంటే ఎగసాయానికి యిలవ తగ్గించేసి, దాన్యంగింజలు కరీదులు తగ్గించేసి, పాలానికి పెట్టుబడులు కత్తిరించేసి ఉన్న డబ్బంతా పరిశ్రమల్లో ఎట్టి ఫేక్టరీలు కట్టించేశారు. దేశంలో గింజలు తగ్గిపోయి కరువొచ్చేస్తుందేమో అంటే ఏరే దేశాల్లో కెల్లి గింజలు కొనుక్కురావాల్సిన సావొచ్చింది యీళ్ళకి. దాంతో యిప్లవం అంటే ఇది కాదోనని కొందరు బాడకోవులు సణగడం మొదలెట్టారు. దాంతో నాయకునికి సిర్రెత్తి ఆళ్లని సైబీరియా అని, మంచూరియా అని మంచు ప్రాంతాలున్నాయ్‌లే- ఆడపోయి సావండని ఊళ్ళలోంచి గెంటించివోరు. ఇదొక్కటే సావేటి నాయకునికి! ఏరే దేశాల్లో ఏరే నాయకులు లేరూ? ఆళ్లేమో యీళ్ల దేశాల్లో సేసుకున్నట్లే మన దేశాల్లో జనాలు యిప్లవం సేసుకుంటే మన దర్జాలు పోయి కొత్తోళ్ళు యీ నౌకరీలు తన్నుకు పోతారని గిట్టని తనం సేత ఉన్నదీ లేనిదీ సేర్చి పెపంచకం అంతా యీళ్ళ గురించి సాడీలు సెప్పడం మొదలెట్టారు. అంతటితో ఊరుకుంటారేంటి! బాగా యుద్ద సామాగ్రి సేసి, ఫీజులు పెంచేసి, పెద్ద పెద్ద రణబేరీలు తెప్పించి మోగించడం ఆరంబించారు. అయన్నీ యిన్నాక కమ్యూనిష్టు నాయకులేంచేశారంటే రెండు పన్లు సేసారు. ఒకటేటంటే ఆళ్లు కూడాఉన్నంతలో ఉన్నంత అని బాగా మందుగుండు సామాన్లు తయ్యారు చేసుకుని, మాంచి రణబేర్లు కొనుక్కుని వాయించడం మొదలెట్టారు. ఇంకో పనేటంటే, ఆళ్లలో జినోవియేవని ఓ విద్వాంసుడు సెప్పిన యిసయం, దానర్దం ఏంటంటే 'ప్రపంచ యిప్లవానికి రాదారి యూరపు కాదయ్యా కామ్రేడూ, ఆసియా లోంచి తవ్వుకురాండ్రీ' అని. దాంతో యీ కమ్యూనిష్టోళ్ళంతా సుకంగా, సుబ్బరంగా తెల్లోడి పెబుత్వంలో బతుకుతున్న మన దేశాల మీద పడ్డారు. మనోళ్ళలో తెలివి తక్కువోళ్లు కొందరుంటారు కద. ఆళ్లని పిలిపించి, లంచాలిచ్చి యిప్లవం సేస్కోండెహె అని సెప్పడం మొదలెట్టారు. "మొదట సెప్పాం సూడండి, యాంగ్‌సే నదీ తీరంలోనో, ఇమాలయాలకి అవతల దిక్కునో ఉన్న సైనా దేశం అనీ అక్కడ సేసుకున్న యిప్లవం అలాంటిదే. ఉత్తర కొరియా వోళ్లని, ఉత్తర యియ్యత్నాం వోళ్లనీ వోళ్ళు కూడా ఆళ్ల మాటలు యినేసి అలాగే సేసుకుందారని సేసేసుకున్నారు. దాంతోటి ఇటు రష్యావోళ్ళు, అటు అమెరికావోళ్ళు ఆళ్ల నేస్తాలు కలిసి సరదాపుట్టినప్పుడల్లా తమ యుద్దాలాడుకొనేందుకు యీళ్ల దేశాల కొస్తారన్న మాట. యుద్దాల సంగతి సరేననుకోండి, యీ యిప్లవం సేస్కున్న దేశాలన్నీ బిరడాకొట్టేసిన సీసాల్లాగా అయిపోయాయి. అక్కడ జనం తుమ్మాలన్నా, దగ్గాలన్నా, పక్కూరికి పోయొద్దారన్నా ఆంచలేనట. ఆళ్లందరూ ఇప్పుడు యిప్లవం అంటే యిలాగుంటాదేంటని రగస్యంగా గుస గుస లాడుతుంటారని అమెరికా వోళ్ళు సెప్తారు."

అప్పుడప్పుడే కాస్త కాస్త అజ్ఞాన తిమిరం వదిలించుకుంటున్న లేనోళ్ళు, "బాబూ, అయితే మన తెలుగు దేశంలో యిప్లవం వచ్చిందన్నారు- అదేటంట," అని అడిగితే ఉన్నోళ్ళు కిసుక్కున నవ్వి, ఎర్రినాయాళ్లలారా, యినండని సెప్పిన దాని సారాంశం:

"కృతయుగం, త్రేతాయుగం, ద్వాపర యుగం, కలియుగం సూసిన భారతదేశం ఇయ్యాల్టి దా నిన్నటిదా సెప్పండ్రా. ఇక్కడ శానా మంది ఋషులు పుట్టారా లేదా? ఈళ్లేం మార్క్సు ఋషి కంటే తక్కువ తిన్నోళ్లా? అసలు బయటోళ్లనుంచి మనం నేర్చుకోవాల్సిందేటుందని? ఇన్ని వేల సంవత్సరాలు నుంచి కష్ట సుకాలు సూస్తూ, తల పండిపోయిన మనోళ్ళు, 'ఏా దేశంలో పేదోళ్లు ఎక్కువున్నారు. యిప్లవం సేస్కోండెహె'అని కమ్యూనిష్టోళ్ళు, ఆళ్ల మాటలు యిని సెడిపోయిన మనోళ్ల పోరెట్టేస్తుంటే యిని యిని ఓ కిటుకు సేశారు. దేశంలో ఉండుండోసారి యిప్లవం వచ్చిందని పేపర్లలో ఏయించేస్తారన్నమాట. అది సతూకున్న మనోళ్ల పై వోళ్ల కొంత కాలం పాటు మన జోలికి రారు".

దాంతో పేదోళ్ళంతా సంతృప్తిగా తలలూపి నవ్వుకుంటూ లేవబోయి మళ్లీ కూర్చున్నారు. కూర్చుని విచారంగా, "అయితే బాబూ మన దేశంలో నిజంగా యిప్లవం రాదంటారా?" అన్నారు. అనగా పెద్దోళ్లు వాళ్లని ఓదారుస్తూ చెప్పిన దాని సారాంశం:

"రాదని ఎవరన్నారెహె. వస్తుందని పురాణాల్లోనే రాశారు. ఎవురో ఓ బెమ్మంగారు ఓ పుస్తకంలో తిది వార నచ్చత్రాలతో సహా రాసేరని యింటున్నాం. ముందు మనం దేశాన్ని అబిరుద్ది సేసుకోవాలి. మార్క్సు మహర్షి పురాణం బాగా సతూకున్న బుద్దిమంతుల్ని ఆసరాగా ఎట్టుకుని, దేశంలో యింకా శానా మందికి కూడూ, గుడ్డా లేకుండా సూసుకోవాలి. ఇన్నేళ్ల నుంచి ప్రయత్నం సేసినా యింకా నూటికి సగం మంది మాత్రమే దరిద్ర రేక కింద ఉండటం శానా యిసిత్రం. ఈ మద్దినేల కొంత మంది ఈ రేక దాటి పైకెల్లి పోయినట్టు సెంటర్లో పెబుత్వం సెప్తోంది కాని నమ్మబాకండి. మా వోళ్లందరం పేర్లు మార్చుకుని, లేనోళ్ల ఏసాలేసుకుని ఆళ్ల కెళ్లాల్సిన అప్పులు అయి తీస్కొంటానే ఉన్నాం. మా ఆడకూతుళ్లక్కూడా సమానంగా ఆస్తులు పంచమంటున్నారు. ఈ సంగతులన్నీ మీకూ తెలుసు. ఇయ్యన్నీ సేసినా మరో పదేనేళ్లలో లేనోళ్లంతా రేక దాటి పై కెళ్తారని సెంటరోళ్ళు అంటున్నారనుకో. అలాగయితే యిప్లవం రావడం శానా కష్టం. మేం సెయ్యాల్సింది మేం సేస్తారనుకోండి. పెబుత్వాలు పద్దతులు మార్చుకోవనుకోండి. అప్పుడు మేం యింకొన్ని రాజకీయ పార్టీలు పెట్టుకొని పూర్తిగా అధికారం మేమే తీస్కొంటాం, మీరెళ్లి కులాసాగా నిద్దర్లోండని చెప్పి, నిద్దర్లోయే ముందు ప్రజావాణి వినపడక వేరే వేరే రాష్ట్రాలట్టుకుని చైతన్యం, విప్లవం బోధిస్తున్న చీఫ్ మినిష్టర్ని, తక్కినోళ్లని పిల్చుకొచ్చి కుర్చీల్లో కూర్చోపెట్టి మళ్లీ వెనకటికి మల్లే అభివృద్ధి చేయించండని ప్రాధేయపడమని రాజధానికి పంపించారు. పేదోళ్ల ప్రతినిధులొచ్చి ప్రభుత్వాన్ని తిరిగి కుర్చీలో కూచో పెట్టడంతో ఆఫీసులు తెరుచుకుని మా తెలుగు దేశం ఎంతో చైతన్యంతో మళ్లీ ముందడుగు వేసింది.

మా పేర్లు మళ్లీ పూర్వంలాగా మార్చుకునేందుకు మాత్రం యింకా అనుమతి కాలేదు.

# ఉగాది

శ్రీ తిరుమల రామచంద్ర

ఉగాది మనకు చాలా ముఖ్యమైంది. దీనితో మననూతన సంవత్సరం ఆరంభమవుతుంది. మనకే కాక, చాంద్రమానం అనుసరించే కర్నాటకులకు, మహారాష్ట్రులకు, మాళవీయులకు, మరికొందరికి ఇది సంవత్సరాది. ఇది చైత్రశుద్ధ పాడ్యమినాడు వస్తుంది.

ఉగాది అనేమాట విచిత్రంగా కనిపిస్తుంది. నిజానికి ఇది యుగాది. అంటే నూతనయుగానికి, నూతనకాలానికి ఆది అని అర్థం. ఈ యుగాది క్రమంగా ఉగాది అనే వాడుకలోకి వచ్చింది. కారణమేమిటంటే, యకారాదిగా ఉన్న అచ్చతెలుగు పదాలు లేకపోవడం. కర్నాటకులు, మహారాష్ట్రులు దీనిని యుగాది అనే అంటారు. యుగమంటే ఒక కాల విభాగమని. వైశాఖశుద్ధ తృతీయనాడు కృతయుగం, కార్తికశుద్ధ నవమినాడు త్రేతాయుగం, భాద్రపద బహుళ త్రయోదశినాడు ద్వాపరయుగం, మాఘబహుళఅమావాస్యనాడు కలియుగం ప్రారంభమవుతాయని, చంద్రసూర్యగురువులకు కొన్ని నక్షత్రాలతో సంబంధం కలిగినప్పుడు యుగాదులు ఏర్పడుతాయని విష్ణుపురాణ భారతాదులు చెప్పుతున్నాయి. ఈ యుగాదులలో మానవులు స్నానంచేసి, పూజాపురస్కారాలు చేసి, దానధర్మాలు, జపతపాలు ఆచరించి పుణ్యం పొందాలని మహాభారతం చెబుతున్నది. దీనిని బట్టి యుగాది ఒక సమయ పరిగణనకు ఆరంభదినమని, పూర్వంకూడా ఇది పండుగదినంగాను, పర్వదినంగాను భావించబడేదని స్పష్టమవుతున్నది. దీనిపరిణామమే నేటి ఉగాది కావచ్చును.

ఉగాదినాడు తెలుగువారు ఉషః కాలంతోనే మంగళాభ్యంజన స్నానం చేస్తారు. కలవారు, లేనివారు కూడ కొత్తబట్టలు కట్టుకొంటారు. ఒక చిన్న తుండు గుడ్డయినా కొత్తది కొనక ఉండరు. ఇండ్ల తల వాకిళ్ళను, తక్కిన వాకిళ్ళను మామిడాకు తోరణాలతోనూ, పూలదండలతోనూ అలంకరిస్తారు. ఇంటి భవంతిని అలికి ముగ్గులు పెట్టి మండపం నిర్మించి, ఆ సంవత్సరం నూతన పంచాగాన్ని, ఆ సంవత్సరాధి దేవతను పూజిస్తారు. పిండివంటలు వండి ఉగాది పచ్చడి చేసి, దేవునికి నివేదించి ఆరగిస్తారు. ఉగాది పచ్చడిని ఉగాది గుజ్జు అనికూడా అంటారు. ఇది ఈ పండుగకు ముఖ్యం. వేపపూత మామిడి ముక్కలు, కొత్తబెల్లం, కొత్త చింతపండు, పచ్చిమిరపకాయ ముక్కలు, ఉప్పు గసగసాలు మొదలైన కొత్త వస్తువులు కలిపి ఈ పచ్చడి సిద్ధపరుస్తారు. దీనికి నేతి తిరగబోత కూడా పెడతారు. షడ్రసోపేతమయిన ఈ రసాయనం సుఖదుఃఖమిశ్రమమైన మానవుని సంవత్సరానికి ప్రత్యేక సంవత్సరమంతా కలుగనున్న సుఖ దుఃఖాలను మానవుడు ఆనాడే చవిచూస్తాడని దీని అర్థం. దీనిలో నేయి కలపడం, మానవుడు సుఖ దుఃఖాలకు అతీతంగా వుండాలని సూచన. ఇలాంటి రసాయనం సేవించిన తర్వాత ఇష్టులతో మృష్టాన్నం భుజిస్తారు.

భోజనానంతరం మూడు జాముల తర్వాత, స్వగృహంలోనో, గ్రామదేవాలయంలోనో, చావడిలోనో జనమంతాచేరి పంచాంగ శ్రవణం చేస్తారు. ఆ సంవత్సరం తమకు జరిగే యోగాలను, కందాయఫలాన్ని, ఆయవ్యయాలను, పంచాంగం ద్వారా తెలుసుకొని, తదనుగుణంగా ప్రవర్తించడానికి సంకల్పించుకొంటారు.

*With the best compliments of*

**Bank of India**

(A Government of India Undertaking)

We are an international bank with a large network of Branches in India and 26 overseas offices in key financial centres in 11 countries including at Manhattan, New York and San Francisco, California, in U.S.A. We offer a range of comprehensive banking facilities including:

- **Checking and Savings Accounts (at New York Branch)**
- **Certificates of Deposit including Euro dollar deposits**
- **Remittance Facilities**
- **Support and assistance for promotion of trade, investment, joint venture industries etc., in India and abroad.**

**It is the quality of service that makes the difference.**

**NEW YORK BRANCH**
Member: FDIC
277 Park Avenue
New York, N.Y. 10172
Telephone: (212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
417 Montgomery Street
Suite #1000
San Francisco, California 94104
Telephone: (415) 926-6326

# క్యాలెండర్ కబుర్లు

కంటికి కనిపించని కాంతి రేఖ కాలం. నిన్న నుంచి నేడులోకి, నేడు నుంచి రేపులోకి ఉత్పతనం చెందడం దానికి సహజ లక్షణం. ఈ మార్పునకు సంకేతాలే పండుగలు. అలాంటి ఒక పండుగ కొత్త సంవత్సరం. అదే మనందరం వేడుకగా జరుపుకొనే 'న్యూ ఇయర్'.

ఈ సంవత్సరారంభం రోజుని ఎవరు ఎప్పుడు ఎలా ప్రారంభించారని కాలజ్ఞాన మొదలుపెడితే ఎన్నో సంగతులు గుర్తుకు వస్తాయి.

సూర్యుడిచుట్టూ భూమి తిరిగే కాలాన్ని సంవత్సరం అన్నారు. దానిని పన్నెండు నెలలుగా విభాగించారు. ఇది సౌరమానం. అలాగే చంద్రుడు భూమి చుట్టూ తిరిగే కాలం నెల. ఈ లెక్కను పన్నెండు చాంద్ర మాసాలున్నాయి. ఇది చాంద్ర మాసం. మనం వివాహాది శుభకార్యాల్ని చాంద్రమానం ప్రకారం చేస్తుంటాము. ఇంగ్లీషు క్యాలండర్ మాత్రం సౌరమానం ప్రకారం గుణించినది.

ఈజిప్టు క్యాలెండర్‌లో 12 నెలలుండేవి. నెలకు 30 రోజులు అయితే సంవత్సరకాలం 365 రోజులు కనుక మిగిలిన ఐదు రోజుల్ని సంవత్సరం చివరి నెలలో కలిపేవారు. గ్రీకులుమాత్రం చాంద్రమానం వాడేవారు. ఈ లెక్కన ప్రతి ఎనిమిది సంవత్సరాలకు మూడు నెలలు కలిపేవారు. అయితే క్రీస్తుపూర్వం 432లో మాటన్ అనే శాస్త్రవేత్త 235 చాంద్రమానాలు 19 సంవత్సరాలకు సమానం అని లెక్క వేశాడు.

మొత్తం మీద కాల గణనంలో తేడాలు మాత్రం పోలేదు. క్రీస్తుపూర్వం 46వ సంవత్సరంలో రోమ్ చక్రవర్తి జూలియస్ సీజర్ చొరవ తీసుకుని సొసిజెనిస్ అనే పంచాంగకర్తచేత లోపాలులేని క్యాలెండర్ తయారు చేయించాడు

భూమి సూర్యుణ్ణి ఒకసారి చుట్టి రావడానికి 365.25 రోజులు పడుతుంది. సంవత్సరానికి 365 రోజులుగా నిర్ణయించి ప్రతి నాలుగు సంవత్సరాలకు మిగిలిన రోజు కలిపే పద్ధతిని అతను సూచించాడు. అదే లీప్ సంవత్సరం. ఫిబ్రవరి నెలకు 28 రోజులు నిర్దేశించాడు. లీప్ సంవత్సరంలో మాత్రం ఫిబ్రవరిలో 29 రోజులుంటాయి. ఈ పద్ధతి 1600 సంవత్సరం వరకు అమలు జరిగింది. తర్వాత ఈ లెక్కలలో పది రోజుల తేడా కనిపించింది. భూమి సూర్యుణ్ణి ఒకసారి చుట్టి రావడానికి కరక్టుగా 365.2422 రోజులు పడుతుందని లెక్కలు వేశారు. అంటే ప్రతి వేయి సంవత్సరాలకు 7.8 రోజులు మిగిలిపోతాయి. ఈ తేడాను సవరించే నిమిత్తం 1582లో గ్రిగరీ ఒక ప్రతిపాదన చేశాడు. అదేమంటే 400 చేత భాగించబడని సంవత్సరాలు "సెంచరీ సంవత్సరాలు" అన్నాడు. వాటిని లీప్ సంవత్సరాలుగా లెక్కించరాదన్నాడు. అంటే 1700, 1800, 1900 సంవత్సరాలలో ఫిబ్రవరి నెలకు 28 రోజులే. 2000 సంవత్సరంలో మాత్రం 29 రోజులు. దీనినే గ్రిగేరియన్ క్యాలండర్ అంటారు. ఇదే ప్రపంచ వ్యాప్తంగా అమలులో ఉంది. ఇదంతా సౌరమానం ప్రకారం వేసినలెక్క.

ఇంత లెక్కకి మూలం సూర్యకేంద్ర సిద్ధాంతం. ఒకప్పుడు భూమి కేంద్రంగా మిగిలిన గ్రహాలు తిరుగుతున్నాయని భావించారు. అయితే క్రీస్తుశకం 476 వాడైన భారతీయ శాస్త్రవేత్త ఆర్యభట్టు, 16వ శతాబ్దికి చెందిన పోలిష్ శాస్త్రవేత్త కోపర్నికస్ ఈ సిద్ధాంతాన్ని సవరించారు. సూర్యుడు కేంద్రంగా మిగిలినగ్రహాలు తిరుగుతున్నాయని వీరు నిరూపించారు. ఇప్పటికీ ఇంకా నిర్దుష్టంగా కాలాన్ని కొలిచే ప్రయత్నాలు సాగుతూనే ఉన్నాయి.

కొత్త సంవత్సరాన్ని ఎప్పుడు, ఎవరు ఎలా ప్రారంభించినా ఇంతటికాలజ్ఞానాన్ని అందించిన శాస్త్రవేత్తల్ని స్మరించుకోవడం ఈ పండుగకు మరింత సార్థక్యం!

—రంగనాథ్.

## పండుగులకు పెళ్ళి

పసివాడని పరువంతో
వరుసగా వచ్చే పండుగుల పడుచులకు
ఇంటింటా స్వాగతాల పందిళ్ళు వేద్దాం
ద్వారాలకు నవ్వుల పువ్వుల
తోరణాలు కడదాం.

పిల్లగాలులను పిలుపుల కంపి
చేమంతుల చిన్నారులనూ
ముద్దబంతుల ముత్తైదువులనూ
పేరు పేరునా పిలుద్దాం
పేరంటానికి రమ్మందాం.

మనసులను చందనంగా చేసి చెక్కిళ్ళకలది
మమతలు పారాణిగ మలచి
ప్రతి పాదానికి పూద్దాం
ఆశల ఆణిముత్యాలతో
రంగవల్లికలు తీర్చి
ఎద వాకిళ్ళను పెళ్ళిపీటలుగ తీరుద్దాం.

శుభాకాంక్షల పూ మాలలే పుస్తెలుగా
తలపుల తారలే తలంబ్రాలుగా
పండుగలకు పెళ్ళిళ్ళు చేద్దాం
బ్రతుకు శృంగాటకంలో
ఊరేగింపులు సలుపుదాం.

—మేకా మన్మథరావు

## శిక్ష

దేహం
తామరాకయింది!
ఒక్క కళ్ళు మాత్రం—
నీళ్ళ నిధుల్ని దాచుకుంటూనే
ఉన్నాయి!
—ఈ జీవన గంగలో
మునిగినందుకు !!!

—రళా శాస్త్రి


WITH BEST COMPLIMENTS FROM

FLUSHING CARPET CENTER

( TWO CONVENIENT LOCATIONS )

36-51 MAIN STREET
FLUSHING, NEWYORK
353-5000

Monday-Friday 9:30A.M.-9:00P.M.
Saturday 9:30A.M.-6:00P.M.
Sunday 11:00A.M.-5:00P.M.

160-34 NORTHERN BLVD
FLUSHING, NEWYORK
353-3400

FROM STORE TO FLOOR IN JUST ONE DAY

LARGE COMPLETE INVENTORY IN STOCK

WE ACCEPT*
VISA, MASTER CARD
& AMERICAN EXPRESS

ON SALE

WE ACCEPT*
VISA, MASTER CARD
& AMERICAN EXPRESS

1986 STYLES AND COLORS, FEATURING
BIGELOW, DOWNS, MOHAWK, MASLAND
ARMSTRONG, TARKETT, MANNIGTON, LINOLEUMS
AND MANY OTHER NAME BRANDS

LARGE SELECTION OF NAME BRAND TILES

SPECIAL SALE ITEMS EVERY WEEK

10% REDUCTION WHEN YOU BRING THIS AD.

## RAM NUNNA – A successful enterpreneur



RAM NUNNA PH.D., FRAMINGHAM, MASS.

☆

Born in a small town Somavarappadu near Kavali in Andhra Pradesh, **Ram Nunna** (nee' Nunna Ramanayya) had his education there and in Kavali and Tirupati. After working as a lecturer in Jawahar Bharati, He joined Boston University in 1968 and earned a doctoral degree in Chemisty. While working for Instrumentation Laboratory in 1974 as a Research Scientist and then as a Product Coordinator for Marketing, he got interested in discovering a good blood gas analytical instrument. Working ferverishly in his basement during weekends and evenings he finally achieved his object. Together with a friend he started **'United Diagnostics'.** Curtis Matheson Scientific Inc. markets his product. From here on, Ram had success, professionally and financially. Ably supported by his wife, Mrs. Malathi, Ram has donated Rs. 3 lakhs for the construction of a high school in his native town and also started many scholarships. **TFAS wishes him good luck and pray for his continued successes all around.**

### Ms. LAXMI PORURI ADDS ANOTHER FEATHER TO HER CAP

OUR Youngster Laxmi Poruri (14) of upland, CA. has won another national championship for GIRLS UNDER 14 Tennis at Miami, FL on MARCH 30, 1986. We are proud of her achievement. We wish her continued successes. Congratulations!!!

TFAS IS PROUD OF THE ACHIEVEMENTS OF OUR TELUGUS. WE WELCOME CONTRIBUTIONS. IF YOU KNOW OF ANY OF OUR PEOPLE'S SUCCESSES, PLEASE SHARE WITH US!



– Blade Photo

**INTERNATIONAL FESTIVAL QUEEN:** Miss India, Roopa Chari, was chosen last night to reign over the International Festival. Representing the India Association of Toledo, she is a pre-med student at the University of Toledo. Julie Vargo, Miss Hungary, was selected as the runnerup. She represents the Hungarian Club of Toledo, and is a senior at Lake High School.

ఏ దేశమున నైన
ఏ పీఠమున నైన
ఏ విద్య నందైన
ఏ సాము నందైన
తెలుగు బిడ్డకు
ఎవరు ఎదురు
నిలువగ లేరు.
శృంగార మడికార
తెలుగు పలుకుల
కన్న, ఉపమాన
ఉసిధార తెలుగు
ఘనతల కన్న
ఏ విధులందైన
ఏ భాయులందైన
మిన్న లేనే లేదు
మున్మాటకే లేదు.

— కిడాంబి రఘునాథ్
PISCATAWAY, NJ

**WITH BEST COMPLIMENTS FROM**

DR.PRASAD R.GUDAVALLI

AND

GOOD CARE NURSING AGENCY

SUITE 1412, 1 Hanson Pl,
BROOKLYN, N.Y. 11243

(718) 622-4300

# అమ్మ...

డా. భావరాజు పరబ్రహ్మమూర్తి
PARSIPPANY, NEW JERSEY.

ప్రొద్దున్నే ఐదు గంటలకు ఫోను మ్రోగింది. ఫోనెత్తగానే ఇండియా నుండి అని అర్థం అయింది. ఆ సమయంలో ఫోనంటే గుండెలు గబగబా కొట్టుకున్నాయి. "....కాదు కదా!" అనుకున్నా. మా తమ్ముడు అటునుంచి చెప్పిన మాటలు మళ్ళీ, మళ్ళీ చెవుల్లో మారుమ్రోగాయి. తరువాత నాకు మరేమీ సమంగా వినపడలేదు అటునుండి. "అమ్మ యీజ్ నో మోర్" అన్న ముక్కలే మిగిలాయి.

కళ్ళు మూసుకుని కూర్చున్నా చాలాసేపు. మెదడులో అనేక ఆలోచనలు వచ్చాయి. రెండు నెలల క్రితమే వెళ్ళి చూసినప్పుడు కొంచెం అనారోగ్యంగా వున్నా ఇంత త్వరలో యిలా అవుతుందనుకోలేదు. ఇకముందు విశాఖపట్టణం వెళ్ళినప్పుడు విమానాశ్రయంలో అమ్మ కనబడదు. నాకు నలభై దాటినా ఇంకా చిన్నవాడిలా చూస్తూ, వెళ్ళినప్పుడల్లా ఇష్టమైన పిండివంటలు చేయడం ఇకముందు జరుగదు. (క్రితంసారి మినపరొట్టి చేయలేదని చాలా అనుకుంది.) ఎనిమిది మంది పిల్లల్ని, కోడళ్ళని, అల్లుళ్ళని, పదహేను మంది మనుమలని, నాన్నగారిని ఏ లోటూ లేకుండా చూసుకుంటూ ప్రేమాభిమానాలను పంచి పెట్టడానికి అమ్మ లేదు. కొడుకు, కోడలు ఉద్యోగం చేస్తూంటే మనుమడిని పగలు చూడడానికి అమ్మ లేదు. బామ్మగారు, అమ్మమ్మ, పిన్ని, మేనత్తలు, మేనమామలు, ఇతర బంధువులు, చుట్టుప్రక్క వున్న మిత్రులు, పనివాళ్ళు .... ఇందరు ఎన్నో సలహాలకు, సహాయాలకు అమ్మ దగ్గరకు వచ్చే అవకాశాలు వుండవు ఇకముందు. నాన్నగారు యూనివర్శిటీలో మీటింగులకు వచ్చినవాళ్ళందరినీ తప్పకుండా యింటికి భోజనానికి పిలవడం కుదరదు.

ఇరవై రెండేళ్ళ నుండి ఈ దేశంలో ఉండిపోవడం వలన రెండు, మూడు సంవత్సరములకు వెళ్ళి చూడడం తప్ప మరేమీ చేయలేకపోయాను. మన చిన్నప్పుడు మనకు చేసిన సేవలకు మారుగా యింత దూరంలో వుండి అమ్మకు చేయగలిగింది తక్కువ. అయినా సరే, ఇండియా వెళ్ళినప్పుడల్లా మనల్ని అమ్మ VIP లాగా చూస్తుంది. ఇరవై ఏళ్ళల్లో నేను అమ్మతో గడిపిన రోజులు చాలా తక్కువ - ఇప్పుడు అనుకుంటే ఏం లాభం? ఏం ఉపయోగం?

మన పిల్లలు కూడా ఇండియాలో ఉన్న మనుమలలాగా బామ్మ, అమ్మమ్మలను తరచు చూస్తూ, వాళ్ళ ప్రేమాభిమానాలను పొంది, తరతరాల నుంచి వచ్చే సాంప్రదాయాలను నేర్చుకునే అవకాశం లేదే అనుకున్నాను. మనం కొనే VIDEO GAMES, COMPUTERS, అమ్మమ్మలు, తాతయ్యలు దగ్గర లేని లోటు తీర్చలేవు.

నా మనస్సులో కలిగిన ఆందోళన, ఆలోచనలు అన్నీ ఇక్కడ వ్రాయడం కష్టం. వెంటనే చేయవలసినది ప్రయాణానికి ఏర్పాట్లు. ఆ తరువాత రెండురోజులలో ప్రయాణానికి సిద్ధమైనాను. ఆ రెండురోజులూ ఎందరో మిత్రులు, మా అమ్మని అసలు తెలియని వాళ్ళు నన్ను వచ్చి చూశారు. ఫోనులో మాట్లాడారు సానుభూతితో. మనకు యీ మిత్రులే బంధువులు, ఆప్తులు యీ దూరదేశంలో.

విశాఖపట్టణం వెళ్ళగానే, నాన్నగారిని, తమ్ముళ్ళని, చెల్లెళ్ళని చూడగానే అప్పటిదాకా లేని దుఃఖం బయటకి వచ్చేసింది.... కానీ మన సంఘంలో ఆడవాళ్ళలాగా మగవాళ్ళు కళ్ళనీళ్ళు పెట్టుకోరు అని సర్దుకున్నా. ఆ తరువాత పదిరోజులు చేసిన "కర్మ" లో ఎన్నోసార్లు వచ్చిన దుఃఖాన్ని లోపలే వుంచుకున్నాం అన్నదమ్ములం. ఎవరూ ఆ చేసేవాటికి అర్థాలు సమంగా చెప్పలేకపోయినా, మాకూ, పెద్దలకూ, సంఘానికి తృప్తి కోసం చెప్పినవన్నీ చేశాం. "కొద్దిరోజుల క్రితమేగా అమ్మ అన్ని సౌకర్యాలతో, పిల్లల సందడిలో ఇంట్లో తిరుగుతూనే వుంది. చివరికి మిగిలేది ఇంతేనా" అనుకున్నా, పడవలో వెళ్తూ, గోదావరిలో మా అమ్మ అస్థికలను కలుపుతూ........

హరికాంభోజి రాగము - రూపకతాళము

పల్లవి ॥ రామ నన్ను బ్రోవరా వేమొకో లోకాభి ॥రామ॥

అనుపల్లవి ॥ చీమలో బ్రహ్మలో శివకేశవాదులలో
ప్రేమమీర మెలగుచుండే బిరుదు వహించిన సీతా ॥రామ॥

చరణం ॥ మెప్పులకై కన్నతావు నప్పుబడక విర్రవీగి
తప్పు పనులు లేక యుండే త్యాగరాజవినుత సీతా ॥రామ॥

"చీమనుండి బ్రహ్మ వరకూ అంతటా వ్యాపించి, అన్ని దైవాలూ నీవే అయి ఉండీ, మనోహరుడవు (అభిరామ). ప్రేమమూర్తివి అయిననీవు నన్నెందుకు రక్షించడానికిరావు? నేనేమీ తప్పుపనులు చేస్తున్నవాడినికానే"

"పిపీలికాది బ్రహ్మపర్యంతం" అనే పండిత వాక్యాన్ని సరళంగా 'చీమలో బ్రహ్మలో' అని అనువదించడం వలననే ఈ కీర్తనలో ఇంత సొగసుంది. (అలా కాకుండా "చీమలో దోమలో" అని ఉండాలని ఒక ప్రముఖ "అమ్మ" వ్యాఖ్యానిస్తే, కొందరు పండితులు కూడా దాన్ని సమర్థించడం విచారకరం).

"మెప్పులకై కన్నతావు నప్పుబడక" అనే మాటకు రక రకాల వ్యాఖ్యానాలు ఉన్నాయి. చూసిన ప్రతిచోట (కన్నతావున) దొరికినవాడికి అప్పులు చేసేస్తూ బ్రతకకుండా అని కొందరు అర్థం చెప్పారు. "నలుగురి మెప్పులకోసమే కాకుండా సహజమైన ప్రేమతో తల్లి దండ్రుల ఋణాన్ని తీర్చుకోవడానికి ప్రయత్నిస్తూ" అని మరికొందరు పండితులు వివరించారు. త్యాగయ్య జీవనవిధానానికి ఈ రెండు వ్యాఖ్యానాలూ సరిపడేవే.

N. SETHIA (N.Y.), INC.

IMPORTERS OF BURLAP & HEMP
EXPORTS - YOU ASK, WE WILL SUPPLY

**Vivek Bendre**
VICE PRESIDENT

310 MADISON AVENUE, SUITE 704
NEW YORK, N.Y. 10017
TEL: 212/557-1114/15/54
TLX: WU 128250

## AN ALGEBRAIC COMEDY

Mr. Venkata Dikshitulu Andavolu
Irvington, New York.

The humor in this mathematical show lies in the fact that the error- a rather elementary one- is somewhat camouflaged and is not at once apparent. Let us take one play from this comic reportoire from the field of Algebra.

To start with, let us take 2=3

We begin with the unquestional equality

$$4-10 = 9-15$$

Then to both sides of the equality we add the same quantity, $6\frac{1}{4}$:

$$4-10+6\tfrac{1}{4} = 9-15+6\tfrac{1}{4}$$

The comedy goes on with the following manipulations:

$$2^2 - 2x2x5/2 + (5/2)^2 = 3^2 - 2x3x5/2 + (5/2)^2,$$

$$(2-5/2)^2 = (3-5/2)^2.$$

Taking the square root of both members of the equation, we get:

$$2-5/2 = 3-5/2.$$

Finally, adding 5/2 to both sides, we arrive at our comical result:

$$2 = 3$$

WHERE IS THE MISTAKE????????????????????

(Don't look at the answer first)

ANSWER:
An error slipped in when we concluded that from

$$(2-5/2)^2 = (3-5/2)^2 \text{ follows}$$
$$2-5/2 = 3-5/2.$$

From the fact that the squares are equal it does not at all follow that the first powers are equal. Say, (-5)

$(-5)^2 = 5^2$m But -5 does not equal 5.

Squares may be equal even when the first powers have different signs. This is precisely the case in our problem.

ANOTHER COMEDY ....... NEXT TIME.

(YOUR COMMENTS ARE ALWAYS HELPFUL TO BRING THE TOPICS OF INTEREST TO YOU..... Editor)




Professional Quality Transfer of VIDEO TAPE through

**DIGITAL SYSTEM**

(From PAL (for India/Pakistan) to NTSC (for U.S./Canada) or NTSC to PAL)
FREE PICK-UP and FREE DELIVERY DOOR-TO-DOOR ANYWHERE IN THE U.S./CANADA AT NO EXTRA CHARGE.
Transfer done at very competitive rates.
NO FLICKERING • NO COLOR DROP • COPY AS GOOD AS THE ORIGINAL




**Ask for Sam**
**R.K. VIDEO DUB INC.**
60-15 Roosevelt Ave., Woodside, N.Y. 11377
CALL TOLL FREE 1-800-851-8514 (Outside N.Y. State)
IN N.Y. STATE, CALL
(718) 639-2881 • (718) 779-5144 • (718) 429-2757
IN CANADA, CALL TOLL FREE 1-800-263-8181
Ask for Rita or John
IN FLORIDA, CALL (305) 372-9443



PAUL R. RAJAN

ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

195 MAIN STREET
METUCHEN, NJ 08840
(201) 321-1991


233 BROADWAY, SUITE 771
NEW YORK, NY 10279
(212) 406-3923

EVENING & WEEKENDS APPOINTEMNTS AVAILABLE

# సాంప్రదాయం

## ముళ్ళపూడి శేషకుమార్

## ఆర్.బి.యస్.ప్రసాద్



పెరుమాళ్ళు కొత్తగా చిత్రసీమలో పాదం మోపిన నిర్మాత. పిల్లలు లేని దూరపు బంధువొకాయన పరలోకానికి టిక్కెట్టు పుచ్చుకొంటూ... తనకున్న యావదాస్తిని ఏంచెయ్యాలో తోచక... ఆ సమయానికి పక్కనే ఉన్న పెరుమాళ్ళు పేరని రాసి మరణించాడు.

పేకాట, తాగుడూ, రేసులూ లాంటి అలవాట్లు లేని పెరుమాళ్ళుకి అలా అనుకోకుండా కలిసి వచ్చిన ఆస్తిని ఏం చెయ్యాలో తోచలేదు. అతగాడిది బట్టతల కావడంతో, జుట్టుపీక్కుని ఆలోచిద్దామన్నా లాభం లేక పోయింది. ఎట్టకేలకు ఫ్లాష్‌లా అతడి మస్తిష్కంలో 'సినిమా' మెదిలింది. వెంటనే ఆ డబ్బుతో సినీ నిర్మాతగా మద్రాస్‌లో అవతారమెత్తాడు. అతడికి చిన్నప్పటినుండీ... చిన్న పిల్లల పత్రికల్లో వచ్చే రాజుల కథలు చాలా ఇష్టం అవడంతో స్నేహితుడి సహాయంతో ఓ ఫేమస్ డైరక్టర్ని ఒప్పించి... భారీగా జానపద వర్ణ చిత్రం తీయడానికి కావలసిన హంగులన్నీ పూర్తి చేసు కొన్నాడు. అదృష్టం బాగుండి, 'జానపద సామ్రాట్'గా వెలుగొందుతున్న హీరో కూడా, పెరుమాళ్ళు తీయ బోయే 'శవాల కోట' సినిమాలో నటించడానికి ఒప్పు కొని కాల్షీట్స్ ఇచ్చాడు. దాంతో పెరుమాళ్ళు ఆనందానికి బ్రేక్ లేకుండా పోయాయి.

సినిమాలో కథ లేకపోయినా నష్టం లేదు— గొప్ప నటవర్గం లేకపోయినా బాధలేదు— రేప్‌సీన్లు, కరాటే సీన్లు పెట్టకపోయినా పర్వాలేదు — కానీ షూటింగ్‌ను మంచి ముహూర్తంలో ప్రారంభించకపోతే మాత్రం సినిమా 'అట్టర్‌ఫ్లాప్' అవుతుందనేది "సినీఘా నమ్మకం"! ఆ నమ్మకాన్నే నమ్మి మంచి ముహూర్తం చూసుకొని షూటింగ్ ప్రారంభించాడు పెరుమాళ్ళు. అనుకున్నదాని కన్నా... కాస్త ఎక్కువగా ఖర్చవుతున్నా, అవరోధాలు లేకుండా షూటింగ్ సాగిపోతోంది.

అది షూటింగ్ చివర్రోజు. యువరాజు వేషంలో వున్న హీరోగారు సమస్త ఆభరణాలతో అలంకరించబడి పట్టాభిషిక్తుడయే సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారు. అలాంటి పాత్రలూ... సన్నివేశాలూ... హీరోగారికి నల్లేరు మీద నడక... వెన్నతో పెట్టిన విద్య... నమిలి పెట్టిన పిండిలాంటిది కావడం వల్ల అవలీలగా నటించేసి ఫస్ట్ షాట్‌లోనే సీన్ని ఓకే చేశాడు. అసలు డ్యూయెట్ సీన్‌కి తప్పితే మిగతా సీన్‌లకు సెకండ్ టేక్ ఛాన్స్ వచ్చినా ఇవ్వడు హీరోగారు.

షూటింగ్ అయిపోగానే— "మా 'శవాల కోట' ఇంత గొప్పగా రావడానికి మీరు చేసిన సహాయం మర్చిపోలేనండి!" అంటూ హీరో వద్దకు వెళ్ళి తన తర్వాత సినిమాకు కూడా హీరోగారు కాల్షీట్లు ఇవ్వడానికి సరిపడా 'వాజ్ లైన్' రాయసాగాడు పెరుమాళ్ళు

హీరోగారు విగ్గు సవరించుకొంటూ— "దాందే ముందండీ.... అది మా విధి!" అంటూ సినిమాలో ఊరికే నటించినట్లుపోజు పెట్టి, "ఇక వస్తా!" నంటూ ఫుల్ మేకప్‌తోనే కారు ఎక్కేసాడు.

పెరుమాళ్ళు కళ్ళు జైంట్‌వీల్‌లా గిర్రున తిరిగాయి. "అదేంటయ్యా డైరెక్టూ! ఎంతో కష్టపడి...ముందు తీయబోయే సినిమాలకు కూడా పనికి వచ్చేట్లుగా యాభై వేలు తగలేసి, ఆభరణాలు దగ్గరుండి డిజైన్ చేయించుకొన్నాను. అలాంటివి ఇప్పుడు కావాలన్నా దొరకవు. అవన్నీ అలా ఒంటి మీదే ఉంచేసుకొని... కారెక్కేశాడేంటయ్యా హీరో—" అంటూ లబో దిబోమన్నాడు.


"అయ్యా... అందుంతేనండీ! షూటింగ్ అయి పోయేసమయానికి ఆయనొంటి మీదా... చేతు ల్లోనా... ఏదుంటే దాన్ని అలాగే ఉంచేసుకొని కారె క్కేస్తాడండీ! మొన్నీ మధ్య ఓ సినిమాలో చివరి బిట్‌గా హీరోయిన్ని ఈ హీరోగారు ఆనందంతో భుజం మీదకు ఎత్తుకొనే సీన్ తీశారు. ఫినిష్...! సీన్ అయిపోగానే, ఆవిడ్నలాగా భుజం మీదుంచేసుకొని కారెక్కేసాడండీ! ఆ హీరోయిన్ మదర్ కమ్ గార్డియన్ లబోదిబోమంటున్నా లాభంలేకపోయింది. అసలిదాయన సాంప్రదాయమండీ!" అంటూ పళ్ళికిలించుకుంటూ అక్కడి నుండి వెళ్ళిపోయాడు డైరక్టర్.

"సాంప్రదాయమా! నాస్తా!" అంటూ పళ్ళు కొరుకుతూ... ఓ పది నిమిషాల తర్వాత హీరోకి ఫోన్ చేశాడు పెరుమాళ్ళు.

"హీరోగారూ! క్షమించాలి! ఇవాళ తీసిన సీన్లో ఒక బిట్ సరిగా రాలేదుట! మళ్ళీ తీయాలంటున్నాడు డైరక్టరు. తమరు రేపొక్కసారి వస్తే... అలాగే... తప్పకుండా... డబ్బేగా... వెంటనే పట్టుబట్టల్లో పంపిస్తా! కానీ తమరు మాత్రం ఇవాల్టి మేకప్ తోనే రావాలి... అలాగే... ఉంటా!" అంటూ హీరోను ఒప్పించి ఫోన్ పెట్టేశాడు.

మర్నాడు హీరోగారు మేకప్‌తో కారు దిగారు. పెరుమాళ్ళు ఎదురెళ్ళి..." ఇబ్బంది

## స్వపరిచయం




హైదరాబాద్‌లోని ప్రాంతీయ పరిశోధనాలయం లో సైంటిస్ట్‌గా ఉద్యోగం. పాప్యులర్ సైన్స్ వ్యాసాలు వివిధ పత్రికలకు వ్రాయడం, రేడియో కార్యక్రమాలు ఇవ్వడం ముఖ్యమైన హాబీలు. ఇప్పటికి ఓ డజను దాకా కథలు ప్రచురణకు నోచుకున్నా... బహుమతంటూ రావడం ఇదే ప్రథమం. ఇది మా జంట మలి కథ.

—ఆర్.బి.ఎన్. ప్రసాద్,
హైదరాబాద్

❋

సంపాదించుకోడానికి సరిపడా చదువు! హాయిగా బ్రతికేయడానికి సరిపడా ఉద్యోగం! రేడియో నాటకాలూ, కార్టూన్స్‌కీ అలవాటు పడ్డ కలం ఈ మధ్యే 'కథ'న రంగంలో కురికింది. మనసులో దిగుళ్ళు, బాధల్ని మర్చిపోయేలా చేయగల హాస్యం అంటే అమితిష్టం. హాస్యాలాడే ఎవరైనా ఇష్టమే.



—ముళ్ళపూడి శేష్‌కుమార్,
హైదరాబాద్

క్షమార్పణ చెప్పుకొన్నాడు. వెంటనే కెమెరాలో ఫిల్మ్ లేకుండా ఓ చిన్న బిట్ షూట్ చేయించాడు.

"ఇకమేం... వెళ్ళొచ్చా!" అడిగాడు హీరో.

"ఒక్క పది నిమిషాలు! మీరు బిచ్చగాడి వేషంలో రాణీ వాసంలోకి ఎంటరయ్యే సీన్‌కూడా సరిగ్గా రాలేదట, కొత్త మీరు బిచ్చగాడి వేషం వేసుకుంటే..." అంటూ నసిగాడు పెరుమాళ్ళు.

హీరో చిరాగ్గా మొఖం పెట్టి..." ఇవన్నీ ముందరే చూసుకోవాలండీ! కొత్త వాళ్ళకి కాల్షీట్స్ ఇస్తే ఇలాగే ఉంటుంది!" అంటూ విసురుగా మేకప్ రూంలోకి వెళ్ళి మేకప్ మార్చుకున్నాడు.

మళ్ళీ కెమెరాలో ఫిల్మ్ లేకుండా షూటింగ్ ముగిసింది.

"ఇకవస్తాం!" అంటూ కారువైపు బయలు దేరిన హీరో తన డ్రస్‌వంక చూసుకొని హఠాత్తుగా ఆగిపోయి వెనక్కి చూశాడు. మేకప్ రూంలో అతడు వదిలిన ఆభరణాల్ని మూటకట్టుకొనే హడావుడిలో ఉన్నాడు పెరుమాళ్ళు. అప్పటికి గానీ... తాను గోతిలో పడ్డ సంగతి తెలియలేదు... పాపం... ఆ హీరోకి!


# OUR COMPLIMENTS

# TO

# B & A SECURITIES CORPORATION

**...For a job well done...**

We appreciate their acumen in Private Placement Real Estate investments and maintaining highest standards of professionalism.

**B & A Securities Corporation**
**477 E. Butterfield Road, Suite 401**
**Lombard, Illinois 60148**

**Chinna B. Boddipalli, President**

**In Illinois: 312-964-2255**
**Toll Free: 800-323-6368**

Balcor

An American Express Company

AMERICAN EXPRESS

# వంటా - వార్పూ .... సుబ్బలక్ష్మి

NEW YORK.

## PASTA - (పాస్తా) - SAUCE (సాస్)

మనవాళ్ళలో చాలా మంది శాకాహారులున్నారు. వాళ్ళకు పనికి వచ్చే వంటకాలు కొన్నే వున్నాయి. అవి SPHEGHETTI (స్ఫెఘెటీ) మొదలయిన ITALIAN PASTA (ఇటాలియన్ పాస్తా), PIZZA (పీట్జా), FALAFEL (ఫలాఫెల్) మొదలైనవి. వీటిలో ఒక్కొక్క దాన్ని గురించి ఒక్కొక్క సంచికలో వ్రాస్తాను.

PASTA (పాస్తా) రకరకములయినవి దొరుకుతాయి, Macaroni (మాకారోని), Sphegh atti (స్ఫెఘెటీ), Rogalli (రొగాట్లి) మొదలయినవి. All purpose flour (మైదా) తో చేస్తారు. ఈ పాస్తాలలో రకరకములయిన వాటికి రకరకములయిన sauce (సాస్)లలో చేసుకుని తింటే బాగుంటుంది. శాకాహారులయితే టొమేటో సాస్, మాంసాహారులు Meat సాస్‌లు తయారు చేసుకోవచ్చును. ఉత్త cheese వేసుకున్నా బాగుంటుంది. పాస్తా మంచి ఆహారము, Low fat, నీటిలో ఉడికించినది. తరువాత Grain food.
పాస్తా వండేటప్పుడు, మెత్తగా ఉడికించకుండా, కొంచెం పలుకు, పలుకుగా వుంటే (Al Dente) బాగుంటుంది. ఇలా కాకుండా పాస్తా ఇటాలియన్ గ్రోసరీ స్టోర్స్‌లో అప్పుడే తయారు చేసినది కూడా దొరుకుతుంది. ఇది 2-3 నిముషములలోనే వుడుకుతుంది. రుచిగా కూడా వుంటుంది. అయితే ఇది 1-2 రోజులకన్నా నిలవవుండదు. పాస్తాకు తయారు చేయగలిగిన సాస్‌లు వ్రాస్తాను.

### 1.a. Basic Tomato Sauce: ఉత్త టొమేటో సాస్:

1. lb Canned Italian style Tomatoes (Peeled chopped & seeded, (Save the juice)
1/4 Cup ఆలివ్ ఆయిల్, Extra virgin, దొరుకుతే
1 Table spoon Dry Bay Leaves, 1 Table spoon OREGANO, 1 Teaspoon Dry Parsley. 2 పెద్ద సన్నగా కోసిన ఉల్లిపాయలు. 1 Teaspoon crushed Red pepper, 1/4 Tea spoon మిరియాలపొడి, 3 పచ్చిమిరపకాయల ముక్కలు., 1/4 Teaspoon garlic powder లేక 3 వెల్లుల్లి పాయలు, ఉప్పు.

ఒక మూకుడులో olive oil ను వేడి చేసి ఉల్లిపాయలను, వెల్లుల్లి రేకులను మెత్తబడేంతవరకు వేయించవలెను. అప్పుడు అందులో టొమేటో ముక్కలు, juice, పచ్చిమిర్చి వేసి మసాలా సరుకులన్నీ ఒకటి తరువాత ఒకటి వేసి Low-Medium heat మీద 5 నిముషాలు మూతవుంచి, ఆ తరువాత మూత లేకుండా కలుపుతూ సుమారుగా 15 నిముషాల సేపు చిక్కబడేంతవరకూ వేడి చేయవలయును. Sauce ముక్కలు ముక్కలుగా చిక్కటి sauce గా ఉండాలి.

NOTE: 1. నూనె ఇంకోటి ఏదైనా వాడవచ్చును. Mix చేస్తే మంచిది.
2. Fresh Tomatoes వాడవచ్చును. 3. Tomato paste Cans వాడవచ్చును. అయితే అది Marinara sauce అవుతుంది.
4. Fresh celery వేయవచ్చును. 5. నిమ్మకాయరసం.
6. Fresh Mushrooms వేయవచ్చును. అయితే వీటిని ఉల్లిపాయలు వేగాక టొమేటో వేసే ముందు వేయవలెను.

Serving Suggestions: PASTA, SAUCE రెండూ వేడిగా వుంటే బాగుంటుంది. Grated Parmesan Cheese తో ఇంకో రుచి.

### 1.b. Sauce #2:

1/2 cup olive oil, 3/4 బుట్టి పచ్చి మిరపకాయ ముక్కలు (విత్తనాలు లేకుండా), 1/2 cup carrot ముక్కలు, 1/4 cup ఉల్లిపాయ ముక్కలు, 1 Celery కాడ ముక్కలు, 4 radish ముక్కలు, 1 or 2 వెల్లుల్లి రేకలు, 1 cup Tomato sauce, 1 cup Zucchini ముక్కలు, 1/2 cup Mushrooms 1/2 cup బఠాణీ గింజలు, 1 large artichoke ముక్కలు

ముందు చెప్పిన విధంగా ఉల్లిపాయలు వేడి చేసిన తరువాత కూరగాయలు ఒకటి తరువాత ఒకటి పైన చెప్పిన విధంగా వేయించి వుడికించవలెను. ఆఖరున Tomato sauce వేయవలెను. Medium heat మీద 4-5 నిముషములు ఉడికించవలెను. ఆఖరున మిరియాల పొడి వేసి దించవలెను.

RECOMMENDED PASTA:
SHELLS, WHEELS OR SMALL RIGATONI.

Century 21
REALTOR MLS
ANN CAIAZZO REALTY, INC.
623 Georges Road
North Brunswick, New Jersey 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

- Buying a home
- Selling a home
- Commercial and Investment property
- Relocation assistance

MURALI B. MANIKONDA
Sales Associate

Each Office is Independently Owned and Operated

ఓ భారతనారి భజనకు వెళ్ళింది అందరూ "హరే రామా, హరే కృష్ణ" అంటూంటె ఈవిడ "హరే ఆయన, హరే ఈయన" అంటూంది. అది విన్న ఓ ఆవిడ ఎందుకు మీరలా అంటున్నారంటే "మా బావగారి పేరు రామ, మా ఆయన పేరు కృష్ణ. పెద్దవాళ్ళకి పేర్లుపెడితే పాపం గదా" అని అందట ఆ ప్రతివ్రత.

—కె. గోపీనథ్, బొండముండ

కోర్టు కేసులో ఇరుక్కున్న మామగారికి అల్లుడు ఈ విధంగా ఉత్తరం వ్రాశాడు: పూజ్యశ్రీ మామగారికి మీ అల్లుడు వ్రాయునది ఏమనగా మీరు కోర్టు కేసులో ఇరుక్కున్నారటగా-భయపడకండి. నేను, మీ కూతురూ, రమ, ఉమ, జయ, పద్మ, రాజు, రాము-మేమంతా వచ్చి మీ కోర్టు కేసు తేలేంతవరకు వుంటాము".

FAMILY WEALTH-BUILDER

*DAMA VENKAIAH

## HOW TO BUILD FAMILY WEALTH AND CUT THREE DIFFERENT TAX BILLS

A single arrangement that provides a taxpayer's family with financial protection while saving him or her estate, gift and income taxes, has to be a super deal. There is such a deal and it's sometimes called a-

SUPER TRUST- Its formal name is the irrevocable life insurance trust. The taxpayer makes payments to a trust that are used to buy insurance on his life. The insurance proceeds will be distributed according to his wishes. Handled properly, (1) a taxpayer can pick up income tax deductions during his lifetime, (2) the payments to the trust won't be hit with gift taxes, and (3) the life insurance proceeds won't be taxed in his estate.

This arrangement is ideal if a taxpayer wants to provide a steady income for his spouse when he is no longer around and then have the funds pass to the children when his spouse dies. And for many two income families, it is equally important that a wife have insurance to provide her spouse with income to replace her salary if anything should happen to her. If a taxpayer has already provided for his or her spouse and wants money to go directly to the children-again, the super trust fits the bill.

Of course, there are other ways to transfer wealth to the family. What makes the super trust a standout is that a taxpayer can leave money to the family and cut three different tax bills at the same time.

(1) Estate tax: The general rule is that life insurance proceeds are not included in a taxable estate if the taxpayer doesn't own the policy at death. As long as someone else owns it (and the proceeds are not payable to the estate), the proceeds are free of estate tax.

But who should own the policy? One answer is the insured's spouse. But if the spouse owns the policy and dies first, then the value of the policy would be taxed in his or her estate.

TAX-SAVING SOLUTION- Let a super trust own the policy. The taxpayer sets up an irrevocable trust (he has no power to cancel the trust) and has it buy the policy on his life. (The trust need not have any other assets than the insurance policy.) The taxpayer then makes periodic gifts to the trust so that it can pay the insurance premiums. When he dies, the proceeds are paid to whomever the taxpayer wanted, as named under the terms of the trust.

Result: The proceeds are not taxed in the taxpayer's estate since he doesn't own the policy. And if his spouse dies first, the proceeds are not taxed in her estate-she doesn't own the policy either.

Of course, if the insured dies first and his spouse is named as recipient of the proceeds from the trust, what's left of the proceeds when she dies will be taxed in her estate.

ANOTHER SOLUTION- Assuming a taxpayer is certain that his other assests will be sufficient to look after his spouse, he may want to keep the trust in business after his death, have it invest the proceeds, and limit his spouse to income from the investments during her life. Then, under its terms, the trust can pay the funds directly to other beneficiaries-say his children-and go out of existence.

Result: Since the taxpayer's spouse has only a right to income from the trust, the trust assets won't be subject to tax in her estate either. (In fact, a taxpayer can even give her spouse a limited right to withdraw trust assets for an emergency without losing the estate tax savings.)

( (2) GIFT TAX & (3) INCOME TAX SAVINGS see next issue)

*TAX, INSURANCE & PENSION CONSULTANT FLUSHING, NY

GOOD LUCK!!

# Paying for College

So you've decided to go to college. Or maybe you're still thinking about it. The big question is: where will the money come from? You've heard about grants and loans, but where are they? And how do you find out if you are eligible for them?

The U.S. Department of Education has two booklets to answer these questions. When you want to know how to meet the costs for college, whether you are straight out of high school or returning to the academic scene after a number of years, look to *The Student Guide: Five Federal Financial Aid Programs 85-86* (Item 513N). This free booklet contains 44 pages of how-to information about applying for federal aid for higher education. It tells you who to ask about the various aid programs, how to apply for them, and the deadlines for application. You may also be eligible for special grants and scholarships. For $3.00 (Item 207N), you can get *Higher Education Opportunities for Minorities and Women,* a catalog of aid available to members of minority groups, but also useful to anyone. For copies of these booklets, write to the Consumer Information Center, Dept. MB, Pueblo, Colorado 81009. Please include the item numbers and any cost.

Grants help many students pay their educational bills. For undergrads, the federal government awards Pell Grants and Supplemental Education Opportunity Grants, both on the basis of need. You can get Pell Grants for as much as $2,100, SEOG's for up to $2,000, and you don't have to pay either of them back. To get a Pell Grant which will cover certain costs that you may have already paid, you must submit your application for the 1985-86 school year by May 1, 1986. However, if you get it in sooner, you will be more likely to get other kinds of aid from your school. Check with your school's financial aid officer for the SEOG deadline.

*Higher Education Opportunities for Minorities and Women* lists other resources for finding scholarships, loans, and grants. There are about 15 pages of general resources—books listing all kinds of sources for college funds—and more than 50 pages of specific scholarships, loans, and grants available for undergraduate, graduate, and post-doctoral students studying many academic subjects.

Everyone has heard of College Work-Study. This is aid in the form of a part-time job, and it is available to both graduates and undergraduates. Each school awards a set amount of Work-Study money to its students who have qualified by showing their need. If you qualify, you will be paid by the hour, at least minimum wage, and the amount you work will be determined by the school. Application deadlines are early in the calendar year, but again, check with your school's financial aid officer.

Students can also get loans to help pay for higher education. The National Direct Student Loan and the Guaranteed Student Loan are offered on the basis of need at low interest rates to grad students and undergrads. You don't have to begin repayment until six months after you finish or leave school. The Financial Aid Report you get from your school will tell you if you qualify for these loans, and the school's financial aid officer will tell you the application deadline. PLUS loans are available to graduate students, independent undergrads, and the parents of dependent undergrads without demonstrated need. Check with your financial institution for information.





# You have a friend



**FOR YOUR EVERY BANKING NEED**

**STATE BANK OF INDIA**

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.

* OUR SPECIALITY – BANKING BY MAIL *

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
DEPOSIT ACCOUNTS
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account

INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business

OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

# ఓ కప్పు కాఫీ

## ఇయం గేహేలక్ష్మీ

ఆ మధ్య నా గేయం ఒకటి అచ్చయింది.

అది రాసి రెండేళ్లయింది. అప్పటికి శ్రీవల్లి అనే అమ్మాయిని ప్రేమిస్తూవుండే వాడిని. కాంపిటేటివ్ పరీక్షలకి చదువులతో నాకు టైములేకా శ్రీవల్లికి ప్రేమమీద నమ్మకంలేకా ఆ ప్రణయం అత్యున్నత స్థాయిలోనే నిలిచిపోయింది. అంటే నా ఆలోచనల్లోఅన్నమాటలెండి. నా ప్రేమ పరాకాష్ఠ చెందినప్పుడు రాసిన గేయంఅది.

ఓ అందమైన శ్రీవల్లీ

నిన్ను చూస్తే రియల్లీ

ఉంటావు లవ్లీ లవ్లీ లవ్లీ!

అలా సాగింది. శ్రీవల్లి ఇప్పుడు ఇద్దరు బిడ్డల తల్లి. అంచాత నేను గేయ రచయిత నయానని మాత్రం ఆనందించాను. కిటికీలో నించి చూస్తే మామిడి చెట్టొకటి కనిపించింది. దానిపక్కన పూతపూసిన వేపచెట్టు. ఆకాశం నీలంగా వుంది. కొత్తగా కవిని అయానుకదా! ఆ ఉల్లాసంలో నా కొచ్చిన శ్లోకం ఒకటి కాస్త గట్టిగానే రెండు సార్లు చదివాను. ప్రకృతి నా ఆలోచనలని స్పందింపచేసి పులకింపచేసిన దానికి రియాక్షన్ అన్నమాట.

గేహే గేహే జంగమా హేమ వల్లీ

వల్యాం వల్యాం పార్వణశ్చంద్రబింబః

బింబే బింబే కోకిలానాం విరావో

రావే రావే జాయతే పంచబాణః

అన్న శ్లోకం వోటి కవి మరో భాషలో రాస్తేనేం? అతన్ని మెచ్చుకోవటంలో ఒక నొబిలిటీ ఉందని పొంగిపోయాను. we the poets–మా హృదయాలు పెద్దవి.

"అలాగటండీ!" అంటూ వొచ్చింది శ్రీమతి. ఆమె కళ్ళు కొంచెం ఎర్రగా ఉన్నాయి. రాత్రి నిద్రలేకపోవడం వల్లనవి అనుకున్నాను.

"ఏమిటీ? ఆ శ్లోకం చక్కగా రాసేదు కామా? అక్కడ ఆ ప్రకృతి సౌందర్యం చూడు. నీలి ఆకాశం! పచ్చటి చెట్లు! బంగారు రంగు వేపపువ్వు! ఎర్రటిపూలు!" అన్నాను. శ్రీమతి కిటికీ దగ్గరకి వొచ్చి అనుమానంగా చూసి "అదన్నమాట సంగతి!" అంది.

ఆమె చాలా కోపంగా ఉందని గ్రహించేశాను.

"ఆ వల్లి ఎవరోనని అనుకున్నాను ఎదురింటి పిల్ల అన్నమాట! దాన్ని రావే రావే అని పిలిచేంతవరకూ వెళ్ళిందన్న మాట వ్యవహారం!" అంది శ్రీమతి. ఆమె కోపం ప్రచండం అయిపోయి కన్నీళ్ళు వొచ్చే సూచనలు కనిపించేయి.

కిటికీలోనించి చూశాను. ఎదురింటి అమ్మాయి గుమ్మంలో నిలబడి మా ఇంటి వైపు చూస్తోంది. ఒక్కసారిగా లోపలికి వెళ్ళిపోయింది.

"నువ్వనుకుంటున్నది కాదు! ఆ అమ్మాయెవరో నాకు తెలీదు" అన్నాను.

"అందుకే కాబోలు రావే రావే అంటే వొచ్చింది–నన్ను చూడగానేవెళ్ళిపోయింది! మీ మగాళ్ళంతా ఇంతే!" అంది శ్రీమతి.

"అది సంస్కృతం....!"అని ఆ శ్లోకం మళ్ళీ చదివేను.

కొంత శాంతించింది శ్రీమతి. "అంటే?"



అంది. అర్థం చెప్పాలి. కాని నాకు అంత బాగా తెలీదు. తెలిసినది కొంచెం చెప్తే కొంప మునిగేలాగ వుంది-నసిగేను.

శ్రీమతి చివాలున లోపలికి వెళ్ళి నా గేయం వున్న పత్రిక తెచ్చింది. "నన్ను మోసం చేద్దామనుకుంటున్నారేమో? ఇది చదివేను. ఇందాకా మీరు వల్లీ అని పిలవడం విన్నాను." అంది ఆ గేయం తీసి చూపిస్తూ.

"నువ్వెవరో తెలీని రోజుల్లో సరదాగా రాశాను అది" అన్నాను. కాని నామీద నాకే నమ్మకం పోయింది.

"అది అప్రస్తుతం, మీరు ఆ వల్లినే చేసుకోలేకపోయారూ? నా మీద ప్రేమ నటించడం ఎందుకూ?" అంది కోపంగా దుఃఖంగా.

ఇంతలో కాల్ బెల్ విని కళ్ళు తుడుచుని శ్రీమతి ఎళ్ళి తలుపు తీసింది.

ఎదురింటి మెరుపుతీగ. జంగమా హేమవల్లి. నా గుండె డబుల్ ఓవర్‌టైం చెయ్యసాగింది.

"అక్కా! నేను శ్యామలని. ఎదురిల్లే! నిన్ననే మద్రాసునించి వొచ్చాను– ఒకసారి మీ పరిచయం చేసుకోవాలనీ ఒక టెలిఫోన్ కాల్ చెయ్యాలనీ వొచ్చాను. కుదురుతుందా?" అంది శ్రీమతి వెనకాలే లోపలికి వొస్తూ. నన్ను చూసి. "నమస్తే అంకుల్!" అంది.

శ్రీమతి ముఖం పార్వణశ్చంద్రబింబంలాగ అయిపోయింది. ఆమె నావైపు తిరిగి "లోపల కాఫీ పెట్టేను. వెళ్ళి తాగండి" అంది. వెళుతూ ఇటుపైని ఆదివారాలు కూడా గడ్డం చేసుకోవాలనీ తెలుగులో కవిత్వం రాయకూడదనీ తీర్మానించుకున్నాను. లోపల కాఫీకూడా లేదు. కాని వెళ్ళి శ్రీమతిని ప్రశ్నించడం భావ్యం కాదని ఊరుకున్నాను.

శ్రీహర్ష


# LAKSHMI PALACE
HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

WE CARRY:

* GROCERIES
* SAREES
* SMALL ELECTRICAL 110/220 VOLTS APPLIANCES
* JEWELERY & 24 KT. GOLD

VIDEO RENTALS IN HINDI, TAMIL, TELUGU, KANNADA, MALAYALAM, PUNJABI AND BENGALI MOVIES AT ATTRACTIVE RATES.

WE HAVE THE LATEST MOVIES.

STORE HOURS: WEEKDAYS 5-8 P.M. SAT. 12-6 P.M. SUN. 12-5 P.M

(201) 227-3564



CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS,NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

# మాయా వినోదం మాజిక్స్


బి.వి పట్టాభిరామ్

Youth:
Ask your parents to translate & explain this trick and enjoy doing this trick.

## పేకముక్కని నిలబెట్టండి

భరత నాట్యంలో పళ్ళెంమీద నిలబడి నృత్యం చేయటం అందరికీ తెలిసిందే. అలాగే ఇంద్రజాలంలో కూడా అలాంటి అంశాలున్నాయి. ఒక మామూలు పేకముక్కను ఇంద్రజాలికుడు ప్రేక్షకులకు పరీక్షకిస్తాడు. తరువాత దానిని బల్లమీద అతి జాగ్రత్తగా నిలువుగా పడకుండా నుంచో పెడతాడు. అంతేకాదు, ఒక గాజుగ్లాసును దాని అంచుమీద నిలబెట్టి ఆ గ్లాసులో ఎత్తునుండి నీరు పోస్తాడు. అసలు ఒక పేకముక్కను మామూలుగా నిలబెట్టడమే అతికష్టం. ఇంక దానిమీద ఒక గ్లాసుపెట్టి అందులో నీరు పోయడమంటే విచిత్రంగా ఉండదూ!

ఈ ప్రదర్శనలో మీయొక్క హస్తలాఘవాన్ని ప్రదర్శించాలి. ఇందులో నీరు నిలబెట్టిన కార్డు మామూలుది కాదు. దానివెనుక నిలువుగా మడిచిన మరొక కార్డుయొక్క సగభాగం జిగురుతో అంటించాలి. మిగతా సగంకార్డు నిలబడడానికి సహాయపడుతుంది. అంటే పైనుండి చూస్తే ఇంగ్లీషు అక్షరమైన "టి" ఆకారంలో ఉంటుంది. ఇప్పుడు మీరు తయారు చేసుకున్న కార్డు మీ కోటుజేబులో ఉంటుంది. ఉదాహరణకు అది ఇస్పేటు ఆసు అనుకుందాం. ఇప్పుడు మరొక మామూలు ఇస్పేటు ఆసును తీసుకొని అది ప్రేక్షకులకు పరీక్షకియ్యాలి. ప్రేక్షకులు మామూలుగా జాగ్రత్తగా పరీక్షించి 'ఓకే' అని తిరిగి ఇస్తారు. అది మీరు తీసుకొని స్టేజిమీదకు వచ్చే సమయంలో తెలివిగా ఈ కార్డును మీ జేబులో వేసుకొని తయారు చేసిన కార్డును బయటకు తీయాలి. ఇక్కడ చాకచక్యంగా ప్రవర్తించాలి. స్టేజిమీద కొచ్చి ఈ కార్డును ప్రేక్షకులకు చూపించి జాగ్రత్తగా మామూలు కార్డు బేలన్సు చేస్తున్నట్లుగా రెండు నిముషములు నటించి జాగ్రత్తగా వెనుకనున్న కార్డును తెరచి వుంచాలి. అపుడు మామూలుగా కార్డు నిలబడుతుంది. ముందున్న వారు ఆ ముక్క మాత్రమే నిలబడిందనుకుంటారు. ఇప్పుడు భరత నాట్యం గురించి చెప్పి ఒక గ్లాసును తీసుకొని, ఈ నిలబెట్టిన కార్డుమీద జాగ్రత్తగా ఉంచండి. కార్డు పడిపోతున్నట్లు నటించండి. కాని, మీరు ఒక కేజీ బరువు పెట్టినా అది పడదు. ఇపుడు గ్లాసులో నీళ్ళుపోసి చూపండి.




ప్రదర్శనానంతరం ఈ కార్డును వెంటనేతీసి జేబులో పెట్టుకోండి! ఎవరైనా మళ్ళీ పరీక్ష చేస్తానంటే అసలు కార్డుతీసి వారికియ్యండి. ఈ అయిటమ్ ప్రదర్శించేముందు స్టేజిమీద మీ అసిస్టెంట్లు తప్ప ప్రేక్షకులెవరూ లేకుండా చూసుకోండి.

### జీవకారుణ్యుడు

వేట నుంచి తిరిగి వచ్చిన డాక్టర్ భర్తను భార్య అడిగింది ఆత్రంగా "దేన్నైనా చంపారా" అని.

"లేదు. అసలు వేటినీ చంపదలచు కోలేదు" అన్నాడు డాక్టర్ భర్త జీవకారుణ్యమూర్తిలా.

"అట్లా కాదు! ప్రాక్టీసంతా పోగొట్టుకున్నది" అంటూ విసవిసా లోపలికి వెళ్లిపోయింది. శ్రీమతి కారుణ్యమూర్తి.

### పాపం! చిన్నది

ఒక వడుచు పిల్ల పొద్దున్నే బ్యాంకుకు వంద రూపాయల నోటు యిచ్చి తన ఖాతాలో జమ వేయ మంది. "ఈ నోటు చెల్లదు. ఇది నకిలీది" అన్నాడు కౌంటరులో వ్యక్తి.

"అయితేవాడు నన్ను రాత్రి రేప్ చేశాద్రోయ్ భగవంతుడో" అని వాపోయింది చిన్నది.




**Dama Venkaiah**
140-14 Laburnum Ave.
Flushing, NY 11355
718/762-7173

Northwestern Mutual Life
The Quiet Company

Satisfied with your <u>IRA Return</u>?
NML ONE FUND a mixture of Stocks, Bonds and Money Market portfolios earned 22.5% in 1985, 69.4% in 4 years.

<u>When is your C.D. maturing next?</u>

Instead of renewing at 7 to 10% Taxable Interest consider NML Single Premium Taxdeferred Annuity and earn over 10%. Invest 10,000 today and get over

15300 in 5 years
25400 10 years
42000 15 years
69100 20 years

1) Your money available to you anytime tax free
2) Bonus Life Insurance between 60,000 and 150,000.

xxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxx

I R A, KEOUGH, and Deffered Annuities
Deductable Business Expense policies
Personal Disability Income Insurance
Life Insurance paid up in 6 to 9 years
Corporate/Partnership Pension plans
Corporate/Partnership Buy-Sell plans

xxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxx

## అమెరికా తెలుగువారికి వంశీ సత్కారం

అమెరికాలో స్థిరపడి తెలుగు కళామతల్లికి నీరాజనాలర్పిస్తున్న మన తెలుగు మిత్రులు వారివారి పనుల మీద ఆంధ్రప్రదేశ్ సందర్శించినప్పుడు వారితో సమావేశాలు ఏర్పాటుచేసి వారిని అందరికి పరిచయం చేసి ఒక వేదిక ఏర్పాటు చేసిన ఘనత 'వంశీ'కే దక్కుతుంది. వంశీ ప్రతి విషయంలోను ముందంజ వేస్తుంది. కేవలం అభినందన సభలకే పరిమితం చేయకుండా సాహితీ వేత్తల జన్మదినోత్సవాలు, సాహిత్య పుస్తకాల ప్రచురణ, మాదిరెడ్డి సులోచన బేబికేర్, వంశీ స్కూలు, డా॥ భోగరాజు పట్టాభి గ్రంథాలయం, ఏర్పాటు రేలంగి వంశీ హోమియో చారిటబుల్ డిస్పెన్సరీ. అంతేకాకుండా కాకతీయ విశ్వవిద్యాలయంలో కృష్ణశాస్త్రిగారి పేర బంగారు పతకం, అలాగే ఆంధ్రా యూనివర్సిటీలో డా॥ భోగరాజు పేర మరో బంగారు పతకం ఎం.ఏ విద్యార్థులకు ఇవ్వటానికి ఏర్పాటు చేసిన ఘనత పొందింది వంశీ, అంతేకాకుండా ఎందరో ఔత్సాహిక కళాకారులకు నాటిక, నృత్యం, పాటలు, సాహిత్య పోటీల ద్వారా నెల నెలా కార్యక్రమాల ద్వారా ఎంతో ప్రోత్సహిస్తుంది. అలాంటి వంశీ ప్రవాసాంధ్రులకు మాదిరెడ్డి, ఘంటసాల, రేడియో అన్నయ్య, గురజాడ అప్పారావు బంగారు పతకాలే కాకుండా అమెరికాలో తెలుగు కార్యక్రమాల అభివృద్ధికి తోడ్పడుతున్న వారికి సుబ్బరామిరెడ్డి పేర బంగారు పతకం స్థాపించింది.

ప్రవాసాంధ్రుల కళాకారులు హైదరాబాదు వచ్చినప్పుడు వారితో కళాత్మక కార్యక్రమాలను ఏర్పాటుచేసి ప్రోత్సహిస్తున్నది.

## నిరంతర సాహితీ సాంస్కృతిక కృషీవలుడు డా॥ కిడాంబి రఘునాథన్

డా॥ కిడాంబి రఘునాథన్ అమెరికాలో ఉంటూ ఊపిరి సలపని పనులలో వుండి తన విలువైన సమయాన్ని వెచ్చించి చేయూతనిస్తూ తెలుగు జ్యోతి పత్రికకు సంపాదకులుగావున్న శ్రీ కిడాంబి రఘునాథ్ గారు ఈ మధ్య హైదరాబాదు సందర్శించారు.

వంశీ మిత్రులు వంశీ సభ్యులు వంశీ కిడాంబి రఘునాథన్‌గారు. న్యూజెర్సీలో వుంటున్న రఘునాథన్‌గారు వంశీ పురోభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నారు. వారు హైదరాబాదు వచ్చిన సందర్భంతో శ్రీ విద్యా కల్చరల్ అసోసియేషన్‌వారు ఏర్పాటుచేసిన 'విశ్వనాథవారి భ్రమరవాసిని' పుస్తకావిష్కరణ సభలో పాల్గొని డా॥ సి. నారాయణ రెడ్డిగారిచే సత్కారం పొందారు. నిజాం కళాశాలలో శ్రీ రఘునాథన్ డా॥ సి. నారాయణరెడ్డిగారి శిష్యులుకూడా.

తర్వాత రేలంగి వంశీ హోమియో డిస్పెన్సరీ పని ప్రారంభించినప్పుడు దానికి దీపం వెలిగించారు ఎస్. వి. రామారావు వంశీ స్కూల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖులెందరో హాజరయినారు. కేవలం 10 పైసలకే మందులు ఇస్తున్నందుకు రఘునాథన్ కార్యకర్తలను ప్రశంసించారు.

జాలీ ఫ్రెండ్స్ మహిళా విభాగం, వంశీ ఏర్పాటు చేసిన అభినందన సభలో రఘునాథన్ పాల్గొని, వంశీ రామరాజు జులై నెలలో అమెరికా వచ్చినప్పుడు ఆనందభైరవి ట్రూప్ వస్తుంది అంటరు మనవాళ్ళే వారికి వీలైనంత సాయం చేయాలని చెప్పి ఎంతో ప్రోత్సహించారని, అన్నారు. అంతే కాకుండా వంశీ సంస్థ చేస్తున్న సాంస్కృతిక, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. ప్రవాసాంధ్రులపట్ల వంశీ సంస్థ చూపిస్తున్న శ్రద్ధ గత 20 సంవత్సరాలుగా మేము కలలు గంటున్న సాంస్కృతిక ప్రోత్సాహం వంశీ అందిస్తున్నదని, ఎంతో ఆదర్శవంతంగా పనిచేస్తున్న సంస్థ వంశీ అన్నారు. ఆచార్య తిరుమల సమర్పించిన అభినందన పత్రం ఆయన్ని ఎంతో ఆకర్షించింది. వంశీ నిజామాబాదు శాఖ కార్యదర్శి ప్రత్యేకంగా మొమెంటో బహూకరించారు. అమెరికా వెళ్ళిన శ్రీ రఘునాథన్ అక్కడినుంచి అందరికి కృతజ్ఞతలు చెప్తూ లేఖ వ్రాస్తూ. వంశీతో ప్రవాసాంధ్రుల మైత్రి అపూర్వం అన్నారు. శివప్రసాద్ ఈల పాట క్యాసెట్ చాలా బాగుందని అమెరికాలో కనీసం 2 గంటల కార్యక్రమం ఏర్పాటు చేస్తే బాగుంటుందనే తలంపు తనకుందని తెలియ చేశారు.

## శ్రీ పండిత వేదాల రంగాచార్యస్వామి

అమెరికానుంచి వచ్చి మన దేశంలో హరేరామ హరేకృష్ణ సమితిని స్థాపించి మన సంస్కృతిని మనకు తెలియచెప్పటం చూస్తూనే వున్నాం. అయితే మన తెలుగువారు భారతీయులు ఇతర దేశాలకు వెళ్ళి మన సంస్కృతిని ప్రతిబింబింపచేసే దేవాలయాల నిర్మాణం చేపట్టి శభాష్ అనిపించుకుంటున్నారు. నేను అమెరికాలో పిట్స్‌బర్గ్ దేవాలయం చూడలేదు గాని, న్యూయార్క్‌లో దేవాలయం చికాగోలోని రెండు దేవాలయాలు సందర్శించటం జరిగింది. న్యూయార్క్ దేవాలయంలో అమెరికాలోని నీగ్రోలు ఇతర పనులు చేయటం కూడా చూశాను. పవిత్రతను సంతరించుకొని. భారతీయ సంస్కృతికి పాటుపడుతున్న దేవాలయాలకంటే, వాటికోసం పాటుపడుతున్న భారతీయులను చూచి మనం గర్వించాలి. అయితే చికాగోలోని అరోరాలో నెలకొనివున్న బాలాజీ దేవాలయ ప్రాంగణం మనోల్లాసాన్ని కలిగిస్తుంది. ఎంతో ప్రశాంతంగా వుంటుంది. చుట్టూ పచ్చిక బెట్టు ఎంతో అద్భుతమైన దృశ్యం కన్ను మూసుకున్నా చెరగని స్వప్నం అది. ఆ దేవాలయంలో అర్చకులు శ్రీ వేదాల రంగాచార్య స్వామివారు. రంగాచార్యగారు బాగా చదువుకున్నారు. ఆయన ఇప్పటికీ అమెరికాలో వున్న తెలుగువారు కనీసం మరచి పోకుండా ఛందస్సులో పద్యం చెపుతుంటారు. సాహితీపరులు వెళితే ఇష్టగోష్టులు ఏర్పాటు చేస్తారు. 1985 లో అమెరికా సందర్శించినప్పుడు వంశీ సేవకు ముగ్ధులయి 'వంశీ'ని అభినవ కృష్ణదేవరాయ ఆస్థానంతో పోల్చి వంశీకి అభినందన పత్రాన్ని సమర్పించారు. చాలా మంది పొరపాటున నాకే అభినవకృష్ణరాయ బిరుదు ఇచ్చారని దానికి అర్హుడుఅవునాకాదా అని తర్కించుకున్నారు. తర్కించుకుంటున్నారు. ఏది ఏమైనా వారి ఆప్యాయత అలాంటిది. అలాగే ఆచార్య తిరుమల గారికి మధుర భారతి బిరుదును ప్రసాదించారు. స్వామిగారు హైదరాబాదు సందర్శించిన సందర్భంలో వంశీ, ఎస్. వి. రామారావు వంశీ స్కూల్లో చక్కని సభ ఏర్పాటు చేసింది. శ్రీ ఎం. వి. సుబ్బారావు గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన్ని ప్రశంసించారు. శ్రీమతి వాసిరెడ్డి సీతాదేవి, ఇల్లిందుల సరస్వతీదేవి, వేదవతి, పన్యాల రంగనాథరావు, డా॥ వాసా ప్రభావతి, బి సుబ్బరాయన్ తదితర ప్రముఖులు సభకు హాజరయినారు. రంగాచార్యస్వామి మాట్లాడుతూ తెలుగువారు ఏ దేశం వెళ్ళినా మన సంస్కృతిని మరచి పోకూడదని, అందుకే నాజీవితం తెలుగు సంస్కృతికి జాతికి అంకితమని తెలుగు నుడికారం తెలుగుదనం మరచిపోకుండా భగవత్‌స్వరూపానికి మారుపేరయిన దేవాలయాలు నిలబెడుతున్నాయని అన్నారు. వంశీ సాంఘిక సేవను ప్రశంసించారు.

## నృత్యరాణి మేనక

శ్రీమతి మేనక చక్కని నాట్య ప్రదర్శనలిచ్చి ఆంధ్రప్రదేశ్‌లో మంచిపేరు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఆమె హౌస్టన్‌లో వుంటున్నారు. ఈ మధ్యనే అక్కడివారికి నృత్యం కూడా నేర్పుతున్నారు. అమెరికావారు మన నృత్యాన్ని కూడా నేర్చుకొనే విధంగా తయారుచేయడంలో కొంత కృషి, సమయం అవసరమని ప్రస్తుతం ఎక్కువగా భారతీయులే ఎక్కువగా మన నృత్యాన్ని అభ్యసిస్తున్నారని అక్కడి పరిస్థితులు వాతావరణాన్ని పట్టి నెమ్మదిగా విదేశీయులకు అలవాటు చెయ్యవలసిన అవసరముందని అంటారు.

## వాణీ కాజా

శ్రీమతి వాణీ కాజాగారు మంచి సంస్కారం వున్న గృహిణి. ఆదరణ, ఆప్యాయత ఆమె సొత్తు. ఆమె సెయింట్‌లూయిస్ తెలుగు సంస్థకు ట్రెజరర్ అంతే కాకుండా తానా సభలకు కో-చైర్‌పర్సన్. ఆమె ఈ మధ్య హైదరాబాదు వచ్చిన సందర్భంగా 'అభినందన'సంస్థ చంద్రమోహన్ గారికి జరిగిన సభలో ఆమెకు మొమెంటో బహూకరించి అభినందించింది. ఆమె జంటనగరాలలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

*(ఫిబ్రవరి '86 వంశీప్రియ నుండి కృతజ్ఞతలతో)*

# ఇల్లు కావాలా? - శ్రీమతి విన్నకోట సుశీలాదేవి

"అద్దెకు ఇల్లు కావాలా? అయితే మాతో సంప్రదించండి."

ఎదురుగా మేడమీది గోడకు వ్రేలాడదీసిన ఆ బోర్డు చూడగానే రాజారావు ప్రాణం లేచొచ్చినట్లయింది.

గబగబా గేటు తీసుకుని లోపలకు వెళ్ళాడు. మెట్లు కన్పించాయి. ఆ మెట్లెక్కి పైకి వెళ్ళాడు. తలుపులు దగ్గరగా వేసి వున్నాయి.

రాజారావు మెల్లగా తట్టాడు. తలుపులు తెరుచుకుని ఒక నలభై ఏళ్ళ వ్యక్తి బయటకు వచ్చాడు!

"ఎవరు కావాలండీ?"

"నా పేరు రాజారావు. నేను ఆ బోర్డు చూసి వచ్చానండీ" అంటూ ఆ బోర్డు వేపు చూపాడు.

"ఓ. అలాగా. రండి రండి" రాజారావుని సాదరంగా ఆహ్వానించాడతడు.

"కూర్చోండి" కుర్చీ చూపాడు. రాజారావు కూర్చున్నాడు.

"నా పేరు విశాలరావు. మీకు ఇల్లు కావాలా?" తను కూడా కూర్చుంటూ అడిగాడు.

"అవునండీ"

"అయితే మీకు ఎటువంటి ఇల్లు కావాలి? ముందూ, వెనకా బాగా ఖాళీస్థలం వుండాలా? అటాచ్డ్ బాత్ వుండాలా? మొజాయిక్ ఫ్లోరింగ్ వుండాలా? మామూలు ఫ్లోరింగ్ వుంటే చాలా? ఎన్ని గదులుండాలి? బెడ్ రూమ్‌లు ఎన్ని వుండాలి? అద్దె ఎంతలో వుండాలి? అయిదారొందలు...."

"ఆగండాగండి!"

అతను ఆగాడు!

"సార్, నన్ను చెప్పనివ్వండి."

"చెప్పండి!"

"నాకు రెండు వందల రూపాయల్లో మూడు, నాలుగు పెద్ద గదులున్న ఇల్లయితే చాలు"

విశాలరావు క్షణం ఆలోచించాడు.

"సరే! మీరు కోరిన ఇల్లు చూసిపెడ్తాను" అభయం ఇచ్చాడతను.

రాజారావు ముఖం విప్పారింది.

"చాలా థాంక్సండీ!"

"అన్నట్లు మీరిప్పుడు ఎక్కడుంటున్నారు?" విశాలరావు అడిగాడు.

"గాంధీనగర్‌లో నండీ!"

"మంచి సెంటర్లోనే వుంటున్నారే. ఎందుకని ఖాళీ చెయ్యాలనుకుంటున్నారు? ఇల్లు బాగా లేదా?"

"బాగానే వుందనుకోండి! అక్కడ మేము పదేళ్ళ నుంచీ వుంటున్నాము. కానీ రెండు నెలల నుంచీ వాళ్ళు అద్దె పెంచమంటున్నారు. అంత డబ్బు పెడ్తే ఇంకా మంచి ఇల్లు వస్తుందేమోనని మా ఆవిడ ఆశ. అందుకే నాకీ తిప్పలు" రాజారావు కొద్దిగా విచారంగా అన్నాడు!

"మీరేం దిగులు పడకండి; మీకు మంచి ఇల్లు దొరుకుతుంది" అంటూ లేచి బీరువాలో నుంచి ఒక కాగితం తీసి ఇచ్చాడు.

"చూడండి. ఈ కాగితంలో కొన్ని ప్రశ్నలున్నాయి. మీరు వాటికి జవాబులు వ్రాసివ్వండి; చాలు."

రాజారావు ఆ కాగితం అందుకుని తనకు కావలసిన ఇంటి వివరాలు వ్రాయసాగాడు. రాజారావది పూర్తిచేసేలోగా విశాలరావు లోపలికెళ్ళి కాఫీ కప్పుతో తిరిగొచ్చి దానిని రాజారావు కందించాడు.

రాజారావు మొహమాటపడ్డాడు.

"ఎందుకండీ రావుగారూ ఈ మర్యాదలు. మీరు మా కోసం ఇంత గొప్ప సేవచేస్తున్నారు. అది చాలదా?"

"అంతంత పెద్ద మాటలు మాట్లాడకండి సార్. నేను చేస్తున్నదేంలేదు. అద్దె ఇల్లు దొరకడం ఎంత కష్టమో నాకు తెలుసు కాబట్టి ఏదో మీకు కొంత సహాకరిస్తున్నాను. ఒకవిధంగా చెప్పాలంటే ఇది నా హాబీ. దీనికే అంతగా పొగిడెయ్యకండి" అన్నాడు విశాలరావు!

కాఫీ త్రాగి 'వస్తానండి!' అంటూ లేచాడు రాజారావు. "వీలైనంత త్వరలో మీకు మంచి ఇల్లు చూస్తాను. మీరు నిశ్చింతగా వుండండి."

రాజారావు జేబులో నుంచి పర్సు తీసి ఇరవై నోటు తీశాడు.

"డబ్బెందుకండీ?"

"మీ ఖర్చులకు వుంచండి!" అందించబోయాడు.

విశాలరావు ముఖం ఎర్రబడింది.

"రాజారావుగారూ. నేను డబ్బు కోసం ఈ పని చెయ్యడంలేదు. ఇది నా హాబీ అని చెప్పాను కదా-దయచేసి ఆడబ్బు పర్సులో పెట్టెయ్యండి" అన్నాడు కఠినంగా!

అతని విశాల హృదయానికి మనసులో జోహార్లర్పిస్తూ రాజారావు బయటికి కదిలాడు.

* * *

రాజారావు ఆ రాత్రి భార్య పద్మతో విశాలరావుని గూర్చి చెప్తూ "పద్మా, అసలు నాకలాంటివ్యక్తి ఒకడున్నాడని తెలీనేతెలీదు ఎక్కడైనా టులెట్ బోర్డు వుంటుందేమోనని వెతుకుతూంటే ఓ బోర్డు కన్పించింది. అప్పుడు నాకెంత ఆనందం కలిగిందో తెలుసా? మనకు ఎలాంటి ఇల్లు కావాలో చెప్తే చాలు, ఆయన చూస్తారు. ఇటువంటి సిటీలో అసలు అద్దె ఇల్లు దొరకడం ఎంతో కష్టం. అంతేకాదు పద్మా. ఆయన ఒక్క పైసా కూడా తీసుకోకుండా ఈ సేవ చేస్తున్నారు తెలుసా?"

పద్మ ఆశ్చర్యంగా వినసాగింది.

"మీరు ఇంత గొప్పగా చెప్తోంటే ఆయన్నొకసారి చూడాలనిపిస్తోందండీ."

"మనకు మంచి ఇల్లు దొరికాక ఆయన్ని మనింటికి భోజనానికి పిలుస్తాలే పద్మా."

"ఆయనెక్కడైనా వుద్యోగం చేస్తున్నారాండీ?" పద్మ అడిగింది.

"తెలీదు పద్మా. ఈసారి వెళ్ళినప్పుడు అడగాలి."

"మళ్ళా ఎప్పుడు రమ్మన్నారు?"

"ఆయనేమీ చెప్పలేదుగానీ నేనే రెండ్రోజులాగి వెడతాను. పద్మా. మనకు అతి


*SHAMIANA*

**SHAMIANA SWEET CENTER**
*DIV. OF MAYA OVERSEAS FOOD INC.*

72-27 37TH AVE.
JACKSON HTS. N.Y. 11372.

SWEETS, SNACKS & SAVOURIES OF INDIA AND PAKISTAN

CONTACT MRS. MODI FOR SPECIAL PRICES ON BULK PACKINGS OF SWEETS, SAMOSAS(ALL TYPES), AND OTHER SAVOURIES FOR *TFAS* READERS.

(718) 458-8512

*MAIL ORDERS PROMPTLY EXECUTED.*



**Krishna M. Vempaty**

ATTORNEY AND COUNSELLOR AT LAW

*All legal services including Discrimination, Real Estate, Wills, Estates Accidents, Family Law & Immigration*

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS
(PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY
ROOM 302
NEW YORK, NY 10010
(212) 242-3333

ఇల్లు కావాలా

చవకలో మంచి ఇల్లు దొరుకుతుంది. అది మాత్రం ఖాయం." గట్టిగా చెప్పాడు రాజారావు!

పద్మ పొంగిపోయింది.

ఆ రాత్రి చాలాసేపటివరకూ వాళ్ళిద్దరూ విశాలరావు గురించి, అద్దె ఇళ్ళ గురించి మాట్లాడుకుంటూ వుండిపోయారు.

*   *   *

రెండ్రోజులు గడిచాయి.

మూడోనాడు సాయంత్రం రాజారావు ఆఫీసునుంచి రాగానే కాఫీ త్రాగి విశాలరావు దగ్గరకు బయలుదేరదామనుకుంటుండగా గేటు తీసుకుని విశాలరావు లోపలకు వచ్చాడు.

రాజారావు సంభ్రమంగా అతడినిఆహ్వానించాడు.

"నేనే మీ దగ్గరకు బయలుదేరదామనుకుంటున్నానండీ."

"ఈ వీథిలో పనివుండి వచ్చాను. ఎలాగూ ఇంతదూరం వచ్చాను గదాని మిమ్మల్నికూడా చూసిపోదామని ఇలా వచ్చాను."

"కూర్చోండి రావుగారూ. పద్మా.విశాలరావుగారు వచ్చారు."

విశాలరావుకు చేసే మర్యాదలో ఎక్కడ ఏ లోపం వస్తుందోనని రాజారావు కంగారు పడిపోతున్నాడు.

"రావుగారూ, మంచినీళ్ళు కావాలా?"

"వద్దండీ."

పద్మ లోపలినుంచి వచ్చింది.

రాజారావు పరిచయం చేశాడు.

"పద్మా, రావుగారికి కాఫీ, టిఫిను తీసుకురా!"

"అలాగేనండీ!" అని పద్మ లోపలికి వెళ్ళింది. విశాలరావు ఇంటిని నాలుగు వేపులా చూస్తూ—

"మీ ఇల్లు బాగానే వుందే" అన్నాడు.

"అవునండీ, మాకు ఎంతో నచ్చిన ఇల్లు ఇది.కానీ మా పిల్లలు పెద్దవాళ్ళవుతున్నారు. తక్కువ అద్దెలో కొంచెం పెద్ద ఇల్లు దొరికితే మారిపోదామని వుంది.ఎక్కడాదొరక్కపోతే దీనిలోనే వుంటాం.ఇల్లు అన్నివిధాలా నచ్చితేగానీ మారదల్చుకోలేదులెండి."

"మీ కెంతమంది పిల్లలు?"

"ముగ్గురు. ఇద్దరు మగపిల్లలు. ఒక ఆడపిల్ల. ఇవ్వాళ వాళ్ళ స్కూల్లో ప్రోగ్రామ్ వుందని ఇప్పుడే వెళ్ళారు" అన్నాడు.

ఇంతలో పద్మ టిఫిను, కాఫీ తెచ్చింది.

విశాలరావు ఉప్మా తింటూ అడిగాడు:

"ఈ ఇంటికి అద్దె ఎంతిస్తున్నారు?"

"నూటయాభై!"

"అలాగా!" అన్నాడు సాలోచనగా:

విశాలరావు టిఫిను, కాఫీ పూర్తి చేశాడు.

"రాజారావుగారూ, ఇక వెళ్ళొస్తానండీ. మీకు త్వరలో మీరు కోరుకునే ఇల్లు చూపిస్తాను" అంటూ ధైర్యం చెప్పి వెళ్ళాడు.

రాజారావు, పద్మ చాలా ఆనందించారు.

*   *   *

వారం రోజులు గడిచాయి.

రాజారావుకు ఇంకా ఇల్లు దొరకలేదు.

విశాలరావు ఇంటికోసం ప్రయత్నిస్తూనే వున్నాడు.

ఒకరోజు రాజారావు విశాలరావుదగ్గరకు వచ్చి "రావుగారూ. ఈ వీధి చివరో ఒక ఇల్లు వుందిటండీ. మా కొలీగ్ చెప్పాడు" అన్నాడు.

"అలాగా, అయితే వెళ్ళి చూద్దాం పదండి!"

విశాలరావు బయలుదేరాడు.

ఇద్దరూ వెళ్ళారు.

ఆ వీధి చివర్లో నిజంగానే ఇల్లు అద్దెకు వుంది. కానీ అది మూడు గదుల ఇల్లు. గదులు చాలా చిన్నవి. ముందుగానీ వెనుకగానీ ఒక్క అడుగు కూడా ఖాళీ స్థలంలేదు. ఇంట్లోకి గాలీ, వెలుతురూ బొత్తిగా రావు.

రాజారావుకేం నచ్చలేదా ఇల్లు.

"ఇదేం ఇల్లండీ! జైలు గదుల్లా వున్నాయి. మనుషులెలా వుంటారు బాబూ దీన్లో. అయినా అద్దె మాత్రం రెండొందల యాభైట. వీళ్ళకు ఆశ చాలానే వుందండోయ్"

"పోనీలెండి! ఇప్పుడేం తొందర వచ్చింది. మనకు తగ్గ ఇల్లు దొరికాక మారదాం" అన్నాడు విశాలరావు.

"అదికాదు రావుగారూ! ఇప్పుడొక చిక్కొచ్చింది ఇంటావిడ ఈ ఫస్టుకి మమ్మల్ని ఇల్లు ఖాళీ చెయ్యమని చెప్పింది" అన్నాడు విచారంగా.

"అదేం అంత హఠాత్తుగా ఎందుకు ఖాళీ చెయ్యమంటున్నారు?" ఆశ్చర్యంగా ప్రశ్నించాడు విశాలరావు.

"వాళ్ళ బంధువులెవరో వస్తారట. ఇల్లు కావాలట."

"అయితే ఏం చేస్తారు?"

"ప్చ్,ఇల్లు వాళ్ళదీ;వాళ్ళు అడిగినప్పుడు ఖాళీచెయ్యకతప్పదుగదా" బాధగాఅన్నాడు రాజారావు.

"అయితే ఒక పని చెయ్యండి.ప్రస్తుతం ఈ ఇంట్లో చేరండి. తర్వాత నెమ్మదిగా మరో మంచి ఇల్లు చూసుకుందాం"

"ఈ ఇంట్లోనా?" అయిష్టంగా ముఖం పెట్టాడు.

"మీరూ ఆలోచించండి. పాపం మీకు అక్కడ ఒత్తిడి ఎక్కువైతే ఇంతకంటే గత్యంతరం ఏముంది?"

రాజారావు మాట్లాడలేదు. ఆలోచన్లో పడ్డాడు.

*   *   *

ఆ నెల చివరి రోజున రాజారావు ఇంటావిడ ఒత్తిడి మూలంగా హఠాత్తుగా ఇల్లు ఖాళీచేసి విశాలరావు వీధిలో వున్న ఇంట్లోకి మారాడు.

ఆ ఇంట్లోకి రావడం అతనికేమాత్రం ఇష్టం లేకపోయినా విశాలరావు త్వరలో మంచి ఇల్లుచూస్తానని ధైర్యం చెప్పడంతో రాజారావు పెద్దగా బాధపడలేదు.

ఆ సాయంత్రం విశాలరావు దగ్గరికి వెళ్ళాడు రాజారావు. కానీ అతడు ఇంట్లో లేకపోవడంతో తిరిగి వచ్చాడు

మర్నాడు వెళ్ళాలనుకున్నాడు కానీ, ఆఫీసు పని మీద అనుకోకుండా-అర్జంటుగా హైద్రాబాద్ వెళ్ళాల్సివచ్చింది. అక్కడ పని చూసుకుని తిరిగి వచ్చేసరికి వారం రోజులు పట్టింది.

ఉదయం మామూలుగా ఆఫీసుకెళ్ళాడు. ఆ సాయంత్రం ఇంటావిడకు కొంత బాకీ ఇవ్వాల్సి వుండి ఆఫీసునుంచే పాత ఇంటికి వెళ్ళాడు

గేటు తీసుకుని లోపలకు అడుగుపెట్టబోయి ఎదురుగా కనబడ్డ దృశ్యాన్ని చూసి అలాగే నిలబడిపోయాడు రాజారావు.

ఇంటిముందున్న ఖాళీ స్థలంలో విశాలరావు, అతని భార్య,పిల్లలు కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు.

గేటు దగ్గరే నిలబడిపోయిన రాజారావుని చూసి,

"రండి రాజారావుగారూ. అక్కడే నిలబడిపోయారే?" విశాలరావు ఆహ్వానించాడు.

రాజారావు లోపలికి వస్తూ—

"ఆదేమిటండీ! మీరు ఇక్కడ వున్నారేమిటి?" ఆశ్చర్యంగా అడిగాడు.

"కూర్చోండి. చెప్తా."

అతని భార్యా పిల్లలు లోపలకు వెళ్ళారు.

రాజారావు కూర్చున్నాడు.

"ఇది మీరు లోగడ వున్న ఇల్లుకదూ? ప్రస్తుతం మేము ఈ పోర్షనులోనే వుంటున్నాం" అన్నాడు విశాలరావు.

రాజారావు తెల్లబోయాడు.

"ఇంటావిడ బంధువులు వస్తారని చెప్పిందిగదా, వీళ్ళెందుకు వుంటున్నారు?"

రాజారావుకంతా అయోమయంగా వుంది.


"రాజారావుగారూ, మేము వుండే ఇల్లు అదే- ఆ మేడమీదిభాగం చూశారుగా. మరీ అగ్గిపెట్టెలా వుంటుంది. కాళ్ళు బారజాపి పడుకునేందుకులేదు అద్దెమాత్రం రెండొందలు ఇల్లు మారాలని ఎప్పటినుంచో అనుకుంటున్నాను. నాకు తిరిగే ఓపిక లేదు. తిరిగినా దొడుకుతుందనేఆశాలేదు. అందుకే ఆ బోర్డు పెట్టాను."

"ఎంత మోసం....నువ్వు....నువ్వు మనిషివి కాదు?" అంటూ పళ్ళు కొరికాడు.

విశాలరావు ముఖంలో నవ్వు మాయమైంది: సీరియస్‌గా రాజారావువేపు చూస్తూ,

"తగ్గండి! మిష్టర్! ఇది మోసం కాదు. లౌక్యం! ఇంకా చెప్పాలంటే జీవన పోరాటం. దీనిలో తెలివితేటలున్న వాడిదే గెలుపు!" అని విశాలరావు చటుక్కున లేచి లోపలకు వెళ్ళి తలుపేసుకున్నాడు.

రాజారావు మూసి వున్న ఆ తలుపుల వేపు వెర్రిగా చూస్తూ వుండిపోయాడు!




WITH THE BEST COMPLIMENTS FROM:

VENKATA S. GORTI

ATTORNEY AT LAW

349 East 149th Street

Suite 710

BRONX, NY 10451.

(212) 292-4403

01845 1284

 K.V.Rao

## ANSWERS TO TELUGU JYOTHI'S 20 QUESTIONS

1. The Country presently known as Scotland (capital Glasgow) in the northern part of England, was known as Caledonia.
2. Venoms and poisons are substances that can do harm. Venom, is used more specifically - a substance that is produced by special tissues and then introduced by means of a venom apparatus.(eg. snake). Animals/plants that are poisonous, but not venomous, are harmful only when ingested (eg. fish known as puffers), or touched (eg. blister beetles) or both (eg. few frogs)
3. The fastest amongst all fishes are marlins, swordfishes and sailfishes which go as fast as 45 miles per hour (possibly more in spurts) for as long as 3 to 4 hours. Whales and porpoises can go half as fast - but still faster than most of our ships.
4. Eddie Arcaro, is the only jockey in all of racing history to have ridden triple crown winners twice - on Whirlaway in 1941 and on Citation in 1948.
5. Yes, indeed ! Gustave Whitelhead, a German born American inventor, flew his experimental model 21 on a controlled flight along the shore of Long Island Sound in 1901 ! But unfortunately nobody took photographs of that and he could not repeat the performance for some reason or other. He left voluminous designs and drafts, which may substantiate his claim.
6. It costs a lot, in addition to your production cost of the film strip you want to be put in the media. During the recent Super Bowl game period it was one million dollars per minute ! An advertisement during the "The Crosby Show" costs $ 270,000 for every 30 sec, and $ 225,000 for 30 sec on the "Dynasty" show.
7. The 'flash-freezing' of the vegetables after cleaning at the farms itself, renders the nutrients to 'stay as they are' state. But for long term and for ecconomy, fruits and vegetables sometimes have to be preserved in cans, then they lose as much as 50 % or even more of the nutrients, plus they have the extra 'preservatives' chiefly salt - bad for high B.P !
8. Yes ! They can grow, but nobody likes to do that way, because, the fruits from the trees of such plants are NOT a true replica of taste or textuure of the original plant. So, everybody likes to get stems (branches) of a recognised quality product apple tree and 'grow' them. Mangoes also are propagated in the same way. Moreover, it saves 3-5 yrs in fruit production.
9. Eastern White Pine, also known as 'the tree that built America' can 'rust' on the main stems due to parasites. But the wood is the best for building floors, windows, doors, walls, etc.
10. Amongst all tress, the oak tree has a strong predilection to 'receive' electrical charges during a thunder-storm. Don't stand near it in rain !
11. Attracted by Sun's gravity, Halley's Comet was racing at 2½ million miles a day by the time the comet was seen in November 85.
12. Forbes magazine's 1985 list of the 400 richest people in th US shows 14 billionares and 386 other rich folks. New York has 81 of the list, The richest one is Sam Walton of Betonville, Ark with $ 2.8 billions. Do you know, since Lotto has come, there is a millionare made every 39 mts ?
13. Delaware was the first to start '13 colonial states' and Arizona was the last to join the Union in Feb 1913.
14. Beleive it or not, India started producing the electrical typewriters only from 1983, from Hindustan teleprinters Ltd, Madras, far far behind many other small countries.
15. According to Guinness Book of Records, records that human hair was split into 16 strands. But one T.Nanjappa of Bangalore recently split the hair into 25 strands !
16. World's largest wreath consisting of 10000 flowers was presented to Swamy Chinmayananda to celebrate his finishing of 10000 poems.
17. Charminar (Four Minarettes), tha land-mark of Hyderabad, India was built in 1591 by Md Quli Qub Shah to mark the cessation of plague !
18. Sutoku, Emperor of Japan, in 12th cent was sent into exile. He copied a religious book called Lankasura Sutra (on Buddism) in his own blood ! His book contained 10,500 words. He came back to power in 1144 and ruled 20 yrs
19. China with some 3.6 million soldiers and officers !
20. Indian Postal system ! It is much bigger than Chinese even !

# The Telugu Fine Arts Society, Inc.

## UGADI CELEBRATIONS

**ON APRIL 12, 1986, SATURDAY, AT 3.00 P.M.**
**AT CONACKAMACK MIDDLE SCHOOL, WITHERSPOON STREET**
**PISCATAWAY, NEW JERSEY**

MCs: Ms. Usha Raghunathan & Mr. Prashant Kocherlakota
Welcome: Dr. R.K. Jonnada

1. Prayer Dance: Ms. Aparna Kolli (10mts)
2. Bharatanatyam Dances:
   - Ms. Radhika Akkapeddi ( 3mts)
   - Ms. Devika Umasankar ( 3mts)
3. Drama: "BOORELAMOOKUDU" (30mts)
   - Sastry: Mr. Navin Ballem
   - Venkamma: Ms. Nandita Kapa
   - Pullamma: Ms. Padma Jonnada
   - Beggar-girl: Ms. Latha Ballem
   - Setty: Mr. Madhav Tadikonda
   - Police: Mr. Ram Akkapeddi
   - Doctor: Ms. Madhulika Patibandla
   - Village-Doctor: Mr. Krishna Atluri
   - Direction: Morristown Telugu School
4. Dances:
   - Ms. Latha Mallavarapu ( 3mts)
   - Ms. Sangeetha Temburni( 3mts)
   - Ms. Sasikala Dayanidhi( 3mts)
   - Ms. Srirekha Dayanidhi( 3mts)
   - Ms. Bharati Priyadarshini Chimmiri ( 3mts)
5. Solo Item: Mr. M.S. Sanjay from Bangalore, India ( 5mts)
6. Dance Drama: SRIKRISHNA LEELALU (30mts)
   - Yasoda: Ms. Radhika Kuchipudi
   - Krishna: Ms. Devasena Vallabhaneni
   - Dancers: Ms. Kranti Yarlagadda, Ms. Radhika Punnamaneni, Ms. Chitra Chandrasekhar, Ms. Santhi Yarlagadda, Ms. Neeru Nookalapati, Ms. Priya Prabhakaran, Ms. Himabindu, Mr. Suresh Aluri
   - Direction: Ms. Uma Vallabhaneni, North Jersey Telugu School
7. Instrumental Music:
   - Ms. Rajita Bhavaraju ( 2mts)
   - Ms. Vasudha Bhavaraju ( 2mts)
   - Veena: Ms. Maya Mohan ( 2mts)
8. Bharatanatyam Dances:
   - Ms. Renuka Umasankar ( 3mts)
   - Ms. Bhavani Ravanan ( 3mts)
   - Ms. Latha Ballem ( 3mts)
9. HISTORICAL DRAMA: "OKKA RAATHRI" (45mts)
   Written By: Mr. Tangirala Subbaraya Sarma

9A. VOTE OF THANKS

10. DINNER

---

# తెలుగు కళాసమితి

## "అక్షయ ఉగాది ప్రభలు"

ఏప్రెల్ 12, 1986, శనివారం మ॥ 3 గం॥
కనాకమాక్ మిడిల్ స్కూల్, విథర్‌స్పూన్ స్ట్రీట్
పిస్కాటువే, న్యూజెర్సీ

MCs: చిరంజీవులు: ఉషా రఘునాథన్, ప్రశాంత్ కొచ్చెర్లకోట | ఆహ్వానము: డా: జొన్నాడ

1. ప్రార్థనా నృత్యం: అపర్ణ కొల్లి (10 ని.)
2. భరతనాట్యం:
   - చి. రాధికా అక్కపెద్ది (3 ని.)
   - చి. దేవికా ఉమాశంకర్ (3 ని)
3. నాటిక: "బూరెలమూకుడు" (30 ని)
   - శాస్త్రి: చి. నవీన్ బల్లెం
   - వెంకమ్మ: చి. నందిత కాపా
   - పుల్లమ్మ: చి. పద్మ జొన్నాడ
   - బిచ్చగత్తె: చి. లతా బల్లెం
   - సెట్టి: చి. మాధవ్ తాడికొండ
   - పోలీస్: చి. రామ్ అక్కపెద్ది
   - డాక్టర్: చి. మధూలిక పాటిబండ్ల
   - భూతవైద్యుడు: చి. కృష్ణ అట్లూరి.
   - దర్శకత్వం: మారిస్‌టౌన్ తెలుగు పాఠశాల
4. నృత్యములు:
   - చి. లతా మల్లవరపు (3 ని)
   - చి. సంగీతా తెంబుర్ని (3 ని)
   - చి. శశికళా దయానిధి (3 ని)
   - చి. శ్రీరేఖ దయానిధి (3 ని)
   - చి. భారతీ ప్రియదర్శిని చిమ్మిరి (3 ని)
5. నృత్యం: మాస్టర్ యం.యస్. సంజయ్ బెంగుళూరు, ఇండియా (5 ని)
6. నృత్యనాటిక: శ్రీకృష్ణ లీలలు (30 ని)
   - యశోద: చి. రాధికా కూచిపూడి
   - చిన్నికృష్ణ: చి. దేవసేన వల్లభనేని
   - ఇతరులు: చి. క్రాంతి యార్లగడ్డ, చి. రాధిక పున్నమనేని, చి. చిత్ర చంద్రశేఖర్, చి. శాంతి యార్లగడ్డ, చి. నీరూ నూకలపాటి, చి. ప్రియ ప్రభాకరన్, చి. హిమబిందు, చి. సురేష్ ఆలూరి
   - దర్శకత్వం: శ్రీమతి ఉమా వల్లభనేని, నార్త్‌జెర్సీ తెలుగు పాఠశాల
7. వాద్యసంగీతం:
   - చి. రజిత భావరాజు (2 ని)
   - చి. వసుధ భావరాజు (2 ని)
   - Ms. మాయా మోహన్ (2 ని)
8. భరతనాట్య ప్రదర్శనలు:
   - చి. రేణుకా ఉమాశంకర్ (3 ని)
   - చి. భవానీ రావణన్ (3 ని)
   - చి. లతా బల్లెం (3 ని)
9. చరిత్రాత్మక నాటిక: "ఒక్కరాత్రి" (45 ని)
   రచన: శ్రీ తంగిరాల సుబ్బరాయశర్మ

వందన సమర్పణ

10. విందు

# COME SEE INDIA THROUGH OUR EYES.



India. Exotic. Mysterious. A land like no other.

White tigers. Pink cities. Sacred rivers. Enchanted days and nights.

The incredible variety of India is matched only by the incredible variety of Air-India tours.

Tours to match your desires and interests.

We have a lot more tours than anyone else because, obviously, no one knows India like we do.

Ask your travel agent or fill in this coupon.

We'll be seeing you.

**AIR-INDIA**
400 Park Avenue, New York, NY 10022
Tell me all about your India tours.

Name ______________________

Address ______________________

City, State, Zip ______________________

Phone ______________________

My travel agent is ______________________

**The Festival of India is coming to the USA in 1985-1986**

एअर इंडिया AIR-INDIA

TOLL-FREE RESERVATIONS
Continental U.S. 800-223-7776; N.Y. City 212-751-6200